సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
బుధవారం • 7 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 219 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

అట్టుడుకిన పార్లమెంట్

- ఉభయ సభల్లో టీడీపీ,కాంగ్రెస్, వైసీపీ, టీఆర్ఎస్ ఆందోళన
- ప్రత్యేక హోదా, విభజన చట్టానికై ఏపీ ఎంపీలు
- రిజర్వేషన్‌లు పెంచాలంటూ తెరాస
- గందరగోళం మధ్య వాయిదా



ఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభలు మంగళవారం నిరసనలు, ఆందోళనలతో దద్దరిల్లిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలకు పట్టు బడుతూ ఏపీకి చెందిన ఎంపీలు ఒక వైపు నిరసన తెలియ చేయగా, రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) మరో వైపు నిరసనకు దిగింది. దీంతో ఇటు లోక్‌సభలోను, అటు రాజ్యసభలు నిరసనలతో అట్టుడికి పోయాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగుదేశం, వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు వేర్వేరుగా ఆందోళన నిర్వహిం చడం గమనార్హం. ప్రత్యేక హోదా అంశమై ఎవరికి వారే ఆందోళన నిర్వహించారు. తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వరుసగా రెండోరోజు మంగళవారం కూడా ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చేసిన విభజన చట్టాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక హోదా, విభజన చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ ఇస్తామని మిగతా 7లో ▶

వాయిదా మీద వాయిదా

సభ జరగనీయకుండా అస్తమానం సభ్యులు అడ్డుతగులు తుండడంతో సభలను వాయిదా వేయాల్సి వచ్చింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సభ ఆరంభం నుండి తెలుగుదేశం, వైఎస్ఆర్‌సీపీ, టీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు సభ సాగనీయకుండా అడ్డుతగులుతూ వచ్చారు. ప్లేకార్డులు ప్రదర్శిస్తూ, నిరసన నినాదాలు చేస్తూ సభలో గందరగోళం సృష్టించడంతో సభ సజావుగా సాగలేదు. రాజ్యసభ రెండోరోజు ప్రారంభం కాగానే ఎంపీలు ఆందోళన చేపట్టడంతో ఉదయం 11.30 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభం కాగానే సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు.అటు లోక్‌సభలోనూ ఎంపీల ఆందోళన కొన సాగింది. విభజన హామీలు నెరవేర్చాల్సిందేనంటూ ఏపీ ఎంపీలు ఆందోళన కొనసాగించారు. మరోవైపు రిజర్వేషన్ల పెంపు అం శంపై తెరాస సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో గందర గోళం నెలకొనడంతో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను మధ్యాహ్నానికి 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభం కాగానే తెలుగుదేశం, తెరాస ఎంపీలు ఆందోళన చేపట్టారు. విభజన హామీలు నెరవేర్చాలంటూ టీడీపీ ఎంపీలు, రిజర్వేషన్ల కోటా పెంపు అంశంపై తెరాస సభ్యులు నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ గందరగోళం మధ్యనే సభను కొనసాగించారు. ఎంపీలు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి బిగ్గరగా నినాదాలు చేయడంతో సభను బుధవారంకు వాయిదా వేశారు.







శ్రీమాతా.. గోమాత



శంకరమఠంలో నిర్వహించిన మహలక్ష్మీ దేవి జయంతి సందర్భంగా వాసవీ ఆధర్యంలో నిర్వహించి శ్రీమాత.. గోమాత ఆరాదనోత్సవంలో పాల్గొన్న భక్తులు.

ప్రేక్షకులు లేక
బోసిపోయిన థియేటర్లు
5వ రోజు సినిమా థియేటర్ల బంద్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మార్చి 2 నుండి దక్షిణాది రాష్ట్రాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సినిమా థియేటర్ల బంద్ మంగళవారానికి 5 రోజులు పూర్త యింది. డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్లు అధికమొత్తం వసూలు చేస్తున్నారని, వాటిని తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాల చలన చిత్ర వాణిజ్య మండలి థియేటర్ల బంద్‌కు పిలుపునిచ్చింది. దీనికి డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలు, థియేటర్ యాజ మాన్యాలు సంఘీభావం తెలపడంతో మిగతా 2లో ▶



పీఎన్‌బీ స్కాం..
చందాకొచ్చర్, శిఖా శర్మలకు సమన్లు



ముంబై : పంజాబ్ నేషన్ బ్యాంకు భారీ కుంభకోణం కేసు సరికొత్త మలుపు తిరుగుతోంది. టాప్ ప్రైవేట్ బ్యాంకు అధికారులకు సీబీఐ ఉచ్చు బిగుస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకు ఎండీ, సీఈవో చందా కొచ్చర్‌కు సీబీఐ సమన్లు జారీచేసింది. చందా కొచ్చర్‌తో పాటు యాక్సిస్ బ్యాంకు ఎండీ శిఖా శర్మకు కూడా నోటీసులు అందాయి. పీఎన్‌బీలో కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మోదీ, మెహుల్ చౌక్సిలకు సంబంధించే వీరికి నోటీసులు అందినట్టు తెలిసింది. అయితే నీరవ్‌మోదీతో తమకేమీ సంబంధం లేదని, గీతాంజలి గ్రూప్‌కు మాత్రమే తాము రుణం అందించినట్టు ఐసీఐసీఐ బ్యాంకు తెలిపింది. అయితే ఎంత రుణం ఇచ్చామో ఐసీఐసీఐ బ్యాంకు వెల్లడించ లేదు. యాక్సిస్ బ్యాంకు కూడా గీతాంజలి గ్రూప్‌కు భారీగా రుణం ఇచ్చి నట్టు తెలుస్తోంది. ఐదు మేజర్ బ్యాంకులకు చెందిన ఎండీలకు ఈ నోటీ సులు జారీచేసినట్టు తెలిసింది. మరోవైపు గీతాంజలి గ్రూప్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ వైస్-ప్రెసిడెంట్ విపుల్ చిటిలియాను సీబీఐ అధికారులు ముంబై ఎయిర్‌పోర్టులో అదుపులోకి మిగతా 2లో ▶

గుజరాత్‌లో ఘోర ప్రమాదం..
25 మంది మృతి



అహ్మదాబాద్ : గుజరాత్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రక్కు భావ్‌నగర్ సమీపంలో రంగేలా వంతెనపై అదుపుతప్పి కిందికి పడిపోయింది. ఈ ఘటనలో 25 మందికి పైగా మృతిచెందగా.. చాలామంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. చెల్లాచెదురుగా పడివున్న మృతదేహాలతో ఆ ప్రాంతమంతా భీతావాహంగా మారింది. ట్రక్కు దాదాపు 60 మంది ప్రయాణికులు మిగతా 2లో ▶

దసపల్లా భూముల్లో
రిజిస్ట్రేషన్లు లేవు
డివిజన్ బెంచ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కోర్టుల ద్వారా మాయ చేసి అత్యంత ఖరీదైన దసపల్లా భూముల్ని కాజేయడానికి ప్రయత్నిస్తున్న భూ బకాసురుల ఆగడాలకు హైకోర్టు అడ్డుపుల్ల వేసింది. సుప్రీంకోర్టు తీర్పుని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ ఆధీనంలో వున్న ఈ భూముల్ని పక్కా రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి భూ బకాసురులు మళ్ళీ పావులు కదిపారు. అయితే మళ్ళీ అడ్డదారుల్లోనే దీనికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. సింగిల్ జడ్జి కోర్టులో జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు ఇచ్చిన తీర్పుల్నింటినీ ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ కొంగర విజయలక్ష్మి నిలుపుజేశారు. ఈ దసపల్లా భూముల్లో కొంతమంది ఐఏఎస్ అధికారుల్ని మేనేజ్ చేసి దాదాపు మూడువేల కోట్ల రూపాయల విలువైన భూముల్ని కాజేయడానికి ల్యాండ్ బ్రోకర్లు యు.ఎల్.సి.సుబ్బరాజు, కోటేశ్వరరావు పన్నాగం పన్నారు.



సుప్రీంకోర్టులో కూడా తప్పుడు రికార్డులు చూపించి తప్పుదోవపట్టించారు. అంతేకాకుండా ప్రభుత్వం తరపున కేసులో వాదనలు వినిపించే విషయంలో ఆలస్యం చేసే విధంగా ఐఏఎస్ అధికారులను మేనేజ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వెలువడింది. అయితే ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించి వేలకోట్ల మిగతా 2లో ▶

టీడీపీ నేతల నిరసనలు
శృతి మించుతున్నాయి
- పిచ్చి వేషాలు వేస్తే సహించం..
- నోరు విప్పితే టీడీపీ బండారం బయటపడుతుంది
- బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ఏపీలో టీడీపీ నేతల నిరసన ప్రదర్శనలు శృతి మించుతున్నాయని.. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించం.. విశాఖలో మోదీకి వ్యతిరేకంగా ధర్నా చేశారని, దీనిపై చంద్ర బాబు సమాధానం చెప్పాల్సిందే అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొ న్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ సోమ వారం విశాఖలో కొందరు టీడీపీ నేతలు ప్రధాని మోదీని అవమానించే విధంగా నిరసన చేసినందుకు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నిరసన తీరును తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. ప్రధానిని కించపరిచే వాళ్లపై సుమోటోగా కేసు నమోదు చేయాలని, చంద్రబాబు వెంటనే వాసుపల్లి గణేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము మిత్రధర్మం పాటిస్తున్నామని, నోరు విప్పితే పరిస్థితి వేరుగా ఉంటుందని వ్యాఖ్యానించారు. హత్యలు చేసే వారికి.. గూండాలకు టిడిపిలో పదవులు ఇచ్చారని విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. టీడీపీలో గుండాలకు, రౌడీలకు మాత్రమే పదవులు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రూ.5 లక్షలు ఇస్తే హత్య చేసేవారిని మిగతా 2లో ▶

జగమే మాయ!



సహనాన్ని పరీక్షించడానికి ఏముంది..
ఎప్పుడో సార్ వీక్ పాయింట్స్ పట్టేసారుగా

విలేజ్ కరప్షన్ కింగ్స్





- బుర్రలు మార్చేస్తారు...భూములూ కాజేస్తారు
- రికార్డులు ట్యాంపరింగ్‌లో సిద్ధహస్తులు
- ఇనాంకు ...నామం
- దేవుడు భూములకు దూపం
- జిల్లాలో వీఆర్వోలదే రాజ్యం....
- రూ. కోట్లకు పడగెత్తుతున్న చిరు ఉద్యోగులు
- ఏసీబీకి పట్టుబడ్డ సంజీవ్, వెంకటేశ్వరరావులే సాక్ష్యం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆ ఊరికి ఆయనే కలెక్టర్... మాటకు ఎదురుండదు.. సంతకానికి తిరుగుండదు..సర్పంచ్ అయినా సీఎం అయినా, తహశీల్దార్ అయినా జిల్లా కలెక్టర్ అయినా ఆయన ఎంత చెబితే అంతే. ఆయన అది నంది అంటే నందే. పంది అంటే పందే.చెప్పుకోవడానికి చిన్న ఉద్యోగమే అయినా... చేసేవన్నీ పెద్ద పనులే. రాష్ట్ర మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్
విశాఖపట్నం | బుధవారం 7-3-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
9735 1/9-6/3

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11334 10/2 - 13/3



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
నెట్ వర్క్ మార్కెటింగ్‌లో ఫుల్/పార్ట్ టైం పనిచేస్తూ మంచి ఆదాయం సంపాదించడానికి అభ్యర్థులు కావలెను.
99660 55830
11429 28/2-7/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

3 లక్షల పెట్టుబడితో
(2 1/2 సెంట్ల భూమి రిజిస్ట్రేషన్)
30 లక్షలు వరకూ పొందే అవకాశం.
(10 శ్రీ గంధం, 8 ఎర్ర చందనం మొక్కలతో), 10 నుండి 12 సం॥ లలో
KHAN SHAIK, CEO
DHATTRI PROMOTERS & DOVELOPERS
Muralinagar jn., Vsp-7
9000928636,9133998820
11363 28/2 -07/3

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

సువర్ణావకాశము
ప్రముఖ సంస్థలో 'మేనేజర్' కేడర్‌లో పనిచేయుటకు వయస్సు 30సం॥ పైబడిన స్త్రీ/పురుషులు కావలెను. రిటైర్డ్/VRS/చదువుకున్న గృహిణులు కూడా అర్హులే. ఆదాయం 30,000/- నుండి 50,000/- వరకూ సంపాదించే అవకాశం.
నిధి : 85006 92674
11368 02/3-9/3

అనుభవం గల **వంట మాస్టర్లు,** హెల్పర్స్, క్లీనర్స్ కావలెను
Real DEEPAK PUNJABI DHABA A/C
హోటల్ మేఘాలయ ఎదురుగా, ఆశీల్‌మెట్ట, వైజాగ్.
93931 09246
0891 - 2743637
00000 5/3 - 12/3

డ్రైవర్లు కావలెను
OLA & UBER
టాక్సీ నడుపుటకు బ్యాడ్జి కలిగి అనుభవం గల డ్రైవర్లు వెంటనే కావలెను, జీతం : రూ. 12,000/-
99662 25019, 9160332909
11080 5/3 - 12/3

WANTED
ACCOUNTANT with fully Computer Knowledge
Qlf : Inter (CEC) / B.Com
Age : 20 to 30 yrs. (M/F)
48-1-30/A, Nr. Reddy Hospital, Ramatalkies, Vizag.
8142147666, 9246666179
11370 4/3 - 11/3

కావలెను
ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు PRO's, TELECALLERS RECEIPTIONISTS కావలెను.
Salary upto Rs. 20,000/-
గాజువాక, విశాఖపట్నం.
7799770103,7799770104
11371 4/3 - 11/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం
కేవలం రూ.1500/-లతో
గోవా యాత్ర
మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11065 22/2 - 09/3

TO-LET SHOPS/OFFICE
Sri Sankara Matam Opposite, Dwarakanagar, 80 feet Road facing, Beside Padmasali Bhavan, Visakhapatnam-16
89780 98572
11369 3/3 - 10/3


Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

విజయనగరం జిల్లా నెల్లిమర్ల టౌన్‌లో రామతీర్థాలు జంక్షన్ వద్ద రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగల ప్రక్కలైనులో ఇల్లు అద్దె + (తనఖా) + అమ్మకమునకు కలదు.
91608 23872
11431 1/3 - 8/3

కావలెను
అక్కయ్యపాలెంలో గల ఆఫీసు నందు పనిచేయుటకు ఆఫీసు అసిస్టెంట్స్- 2 ఆటో డ్రైవర్లు కావలెను.
9246612502, 0891-2532279
11365 1/3 - 8/3

WANTED
Office Assistants (Male)
Modern Dotmitory 3rd Floor, ANR Shopping Mall Building, Dwarakanagar, Visakhapatnam-16
9052501379, 8121000222
11077 3/3 - 10/3

కావలెను
ఆటో డ్రైవర్ కమ్ హెల్పర్ కావలెను.
జీతం : 8500/-
94416 81757
11428 28/2-7/3



న్యూమరాలజీ
విద్యార్థుల పేర్లు న్యూమరాలజీ ద్వారా సవరించుకుని, విద్యా, ఉద్యోగ వ్యాపారాలందు అభివృద్ధి సాధించుటకై సంప్రదించండి.
శ్రీనివాస సాయి, డైమండ్ పార్కు వద్ద, ద్వారకానగర్ 2వ లైన్, వైజాగ్
ఫోన్ : 81791 66777
11071 28/2-7/3

BUSINESS OFFER
P/F RBI అండర్‌లోని NBFC (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ) కేటగిరిలో రిజిష్టర్ అయిన NEW SHOP కంపెనీలో కేవలం రూ॥ 500/- పెట్టుబడితో లక్షలు సంపాదించు అవకాశం.
73308 37549
11072 28/2-7/3

PLOTS FOR SALE
నెలకు 5000/- EMI తో Vuda Plot 12/30 నెలల వాయిదాల్లో కొత్తగా నిర్మించబోయే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి అతి దగ్గర్లో చ॥గ॥ 5800/- బుకింగ్ రూ.20,000/-
99481 48009
98489 65432
11364 28/2-7/3

వధువు కావలెను
పుట్టిన తేది : 26-05-1985
ఎత్తు : 5'.10"
రంగు : చామనచాయ
చదువు : B.Sc కెమిస్ట్రీ,M.Sc (CI)
ఉద్యోగం : ఫార్మా కంపెనీ
గోత్రం : భరద్వాజస, బ్రాహ్మణ
శాఖ : ఆరువేల నియోగు వరుడిని
శాఖ పట్టింపులేదు.
88860 80250
88971 04555
11074 1/3 - 8/3

కావలెను
మల్టీ కలర్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
93485 50909

పార్ట్ టైం /ఫుల్‌టైం జాబ్స్
ప్రముఖ హోటల్స్ , మాల్స్, హాస్పటల్స్, ఇండస్ట్రీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, డ్రైవర్స్ & మ్యాన్ పవర్ M/F కావలెను. చదువుతో పనిలేదు.
98481 35331
98487 82255
11079 5/3 - 12/3

ViVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్ మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
- ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్
- డయాలసిస్ టెక్నిషియన్
- ఫ్లెబోటోమి టెక్నిషియన్
- డెంటల్ అసిస్టెంట్
- జనరల్ డ్యూటీ అసిస్టెంట్

Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం
11078 5/3 - 12/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11064 20/2-7/3

Plots for Sale
భోగాపురం NH 16కు ఆనుకొని భీమిలికి ఐఎన్ఎస్ఐ కళింగకు 2.5 కి.మీ. దూరంలో వుడా ఎల్‌పీ నెంబరుతో ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. బ్యాంకు లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్
8790816762, 9581570806
9592 20/2-7/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11136 11/2 - 12/3

TO-LET
PVJR గెస్ట్ హౌస్ బిల్డింగ్ నందు 2ఫ్లోర్లు (15X90) స్కూలు బిల్డింగ్‌కు అనుకూలం. అన్ని సౌకర్యములతో అద్దెకు ఇవ్వబడును.
98496 90327
80085 40434
11435 5/3 - 12/3

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11073 1/3 - 8/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 ysears A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11366 1/3 - 8/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

వైద్యరాజ్ ఔషధ-శాల
కేరళ ఆయుర్వేద పంచకర్మ సెంటర్
మా ప్రత్యేకతలు
ఆయుర్వేద రెజువినేషన్ థెరపీ & అన్ని రకముల చికిత్సలు కలవు. సాంప్రదాయ పద్ధతిలో, ప్రత్యేక శ్రద్ధతో చికిత్స చేయబడును.
నిపుణులైన కేరళ డాక్టర్లు, థెరపిస్టులచే చికిత్స చేయబడును.
ఎఫెక్టివ్ ట్రీట్‌మెంట్స్ : స్పాండిలైటిస్, ఆర్థరైటిస్, బ్యాక్‌పెయిన్, మైగ్రేన్, సైనసైటిస్, సోరియాసిస్, చర్మ రోగములు, రక్తపోటు, చెవి-ముక్కు-గొంతు సమస్యలు, పిల్లలు లేని సమస్యలు, అధిక బరువు, ఆస్థమా, గుండె వ్యాధులు, ఎలర్జీ సమస్యలు మధుమేహం, నిద్రలేమి, మొ॥ లగు సమస్యలకు సరియైన చికిత్స చేయబడును.
సీనియర్ వైద్యుల అపాయింట్‌మెంట్ కొరకు ఈ నెంబర్లను సంప్రదించగలరు.
90305 68264
76758 61446
డోర్. నెం.58-14-56/1/1, జర్నలిస్టు కోలనీ, రైతు బజార్ దగ్గర, P.F. ఆఫీస్ వెనుక, మర్రిపాలెం వుడా లే-అవుట్, విశాఖపట్నం-19. ఫోన్ : 0891-2568264
www.vaidyarajayurvedic.com
11075 1/3 - 8/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11076 2/3-17/3

పరీక్షలొచ్చేసాయి
మీ పిల్లలు పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఉచిత కౌన్సిలింగ్, రక్ష సరస్వతి పూజలో పాల్గొనండి.
శ్రీ రుద్రా జ్యోతిషాలయం
98481 84660
11074 1/3 - 8/3

లీడర్
చదవండి !
చదివించండి!!

వెంటనే కావలెను
ఎటువంటి బాదరబందీ లేనివారు సీతమ్మధార ఏరియా లోని ఇంట్లో వుండి వంట చేసి ఇల్లు చూసుకొనుటకు వంటమనిషి కావలెను
98663 19393
11367 1/3 - 8/3

శృతి మించుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్స హిస్తున్నారన్నారు. రూ.10 లక్షలను ఇస్తే నన్ను కూడా చంపేస్తారు. టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ హుందాగా నిరసన చేస్తే బాగుండేది. మోదీ మెడలు వంచినట్లు ఆయన నిరసన తెలిపారు. రౌడీలను అద్దెకు తెచ్చి టీడీపీ ధర్నాలు చేయిస్తోందన్నారు. గవర్నర్ ప్రసంగానికి ఎమ్మెల్యే డుమ్మా కొట్టి ప్రధానిపై నీచంగా నిరసన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మెడలు వంచుతామంటూ విశాఖలో ఎమ్మెల్యే వాసుపల్లి ధర్నా చేయడాన్ని ప్రశ్నించిన ఆయన, ఈ ధర్నా కోసం డబ్బులిచ్చి మనుషులను తరలించారని, దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సీఎం మౌనంగా ఉంటే ఆయన ప్రోత్సాహం వల్లే ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారని భావించాల్సి వుంటుం దని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి వెంటనే తన ఎమ్మెల్యేలను, నేతలను అదుపులో పెట్టుకునే చర్యలు తీసుకోవాలని, లేకుంటే బీజేపీ శ్రేణులు సైతం నిరసనలకు దిగుతాయని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు.

ప్రేక్షకులు లేక బోసిపోయిన థియేటర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 2వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ అయ్యాయి. దీంతో వందలాది మంది ప్రేక్షకుల సరదాగా సినిమాలు చూద్దామని వచ్చి అవి ఆడడం లేదని తెలుసుకొని వెనుదిరుగుతున్నారు. డిజిటల్ ప్రొవై దర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య జరుగుతున్న వార్ ప్రభావం వల్ల బంద్ తీవ్రతరం అయ్యిందనే చెప్పాలి. ఈ బంద్ ప్రబావం వల్ల రోజుకు కొట రూపాయల్లో డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు వాటిల్లుతున్నాయని తెలియవస్తున్న సమాచారం. ఈ మధ్య కాలంలో పెద్ద సినిమాలు రిలీజ్ కావలసి ఉన్న నేపద్యంలో జరుగుతున్న బంద్ ప్రభావం ఏవిధంగా ఉంటుందనేది ప్రజల్లో చర్చ మొదలైంది. డిజిటల్ ప్రొవైడర్లు ఉత్తరాది, దక్షినాదిన అమలు చేస్తున్న పన్నువిధింపుల్లో పూర్తి స్ధాయిలో వ్యత్యాసాలు ఉన్నట్లు తెలియవస్తుంది. దీని ప్రభావం కారణంగా వేలాదిమంది సినిమాహాళ్ళలో పనులు నిర్వహించే కార్మికులు రోడ్డున పడే పరిస్థితులు ఉత్పన్నమైయ్యే ప్రమాదం ఉందని సినిమా దియేటర్లలో పనులు చేస్తున్న కార్మికులు ఆందోలన చెందుతున్నారు. ఏదిఏమైనా బంద్ ప్రభావం రాష్ట్రాలపై ఏవిధంగా ఉండబోతుందో వేచి చూడాల్సిందే. మల్టీప్లెక్స్‌లలో సినిమా హాళ్లతో పాటు అనేక మంది ఇతర వ్యాపారాలు చేసుకుంటుంటారు. సినిమా చూసేందుకు వచ్చే వందలాది మంది షాపింగ్ చేసి తమకు ఇష్టమైన వాటిని కొనుగోలు చేసేందుకు అన్ని రకాల వస్తువులు ఇందులో అందుబాటులో ఉన్నా సినిమా హాళ్ల మూతపడడంతో వీరి వ్యాపారాలకు కూడా బ్రేక్ పడింది. మరోవైపు సినిమా హాళ్లు నడవక పోవడంతో అక్కడ చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్లతో జరుగుతున్న చర్చలు సఫలమయ్యే వరకు తెలుగు సినిమాల ప్రదర్శన నిలిచిపోయే అవకాశం ఉండడంతో నగరవాసులు వారాంతపు దినాల్లో సినిమాలు కాకుండా ఇతర వినోద కార్యక్రమాలపట్ల ఆసక్తి చూపాల్సివస్తోంది.

గుజరాత్‌లో ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులకు ఘటనాస్థలిలో ఉన్న అంబులెన్సుల్లోనే చికిత్స నిర్వహిస్తున్నారు. ట్రక్కు బోల్తా పడటంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. మరి కొన్ని మృతదేహాలు నాలాలో పడిపోయాయి. సహాయక చర్యలకు ఇబ్బందిపడ్డారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది.

కార్తీకి సుప్రీం షాక్



న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా ముడుపుల కేసులో మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత పీ. చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరానికి ఎదురుదెబ్బ తగిలింది. కార్తీ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. కార్తీపై నమోదైన మనీలాండరింగ్ కేసుపై ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ముందస్తు అరెస్టులను నివారించేందుకు ఎలాంటి రక్షణ ఇవ్వబోమన్న సర్వోన్నత న్యాయస్థానం కేసు విచారణను మార్చి 9కి వాయిదా వేసింది. తనకు ఈడీ జారీ చేసిన సమన్లను కొట్టివేయాలంటూ కార్తీ చిదంబరం సోమవారం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అవినీతి కేసును విచారిస్తున్న సీబీఐబైకుల్లా సెంట్రల్ జైల్లో కార్తీని ప్రశ్నిస్తోంది. తన తండ్రి ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఐఎన్ఎక్స్ మీడియాలో విదేశీ పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్ లభించేలా చేసేందుకు కార్తీ చిదంబరానికి భారీగా ముడుపులు ముట్టాయని సీబీఐ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే సీబీఐ వాదన అవాస్తవమని..రాజకీయ కక్షతోనే తనను వేధిస్తున్నారని కార్తీ ఆరోపిస్తున్నారు.

CHANGE OF NAME
I, CHINTHAPALLI GOURI RUPAKUMARI (Old Name) D/o. CH. APPARAO, Residing at Rly Quarters No. 492/B, Railway Quarters, Jail Road Area, VSP-04 have been changed my Name shall be henceforth known as SARIKI RUPAKUMARI (New Name) W/o.SARIKI VENKATA DURGA PRASAD
11436 one day

CHANGE OF NAME
I, BANTUBILLI HYMAVATHI (Old Name) D/o. B. LAKSHMANA RAO, Residing at Rly Quarters No. 430/A, Railway Quarters, Jail Road Area, VSP-04 have been changed my Name shall be henceforth known as SARIKI ANUSHAA (New Name) W/o.SARIKI MANGESWARA RAO
11437 one day

దసపల్లా భూముల్లో రిజిస్ట్రేషన్లు లేవు

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు పరం చేసిన అధికారులపై ఇంతవరకూ చర్యలేదు. ఈ నేపథ్యంలో తాము సుప్రీంకోర్టులో గెలిచామన్న కారణంతో ఈ భూముల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం, నిర్మాణాలకు అనుమతులు పొందడం కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. అందులో భాగంగా పది మంది దసపల్లా భూముల్ని రిజిస్ట్రేషన్ చేయాలని సబ్ రిజిస్ట్రార్‌ని కోరాయి. అయితే ఈ భూములు 22 (ఎ) వున్నందున రిజిస్ట్రార్ తిరస్కరించారు. దీనిపై విడివిడిగా పది పటిషన్ల ద్వారా సింగిల్ జడ్జి కోర్టును ఆశ్రయించారు.

సింగిల్ జడ్జి ప్రభుత్వం తరపున వాదనలు వినకుండానే జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1ను రిజిస్ట్రేషన్ చేసేయాల్సిందిగా ఆదేశాలిచ్చేశారు. దీనిపై కలెక్టర్, రిజిస్ట్రేషన్ శాఖ ముఖ్యకార్యదర్శి, మరో ముగ్గురు, అధికారులు అప్పీలు వేశారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున స్వయంగా అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. ప్రభుత్వ వాదనలు వినకుండా సింగిల్ జడ్జి తీర్పునివ్వడాన్ని ఆక్షేపించారు. ఈ వాదానలతో ఏకీభించిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఇచ్చిన తొమ్మిది అనుమతుల్ని రద్దు చేసింది. ప్రభుత్వ వాదనలు విన్న తరువాతనే సింగిల్ జడ్జి దీనిపై తీర్పునివ్వాలని ఆదేశిచింది. దీంతో దసపల్లా భూములను కాజేయాలని ప్రయత్నిస్తున్న బకాసురులకు అడ్డుపడింది. సింగిల్ జడ్జి కోర్టులో రిజిస్ట్రేషన్‌కు అనుమతి పొందిన వారిలో చింతా శేషుకుమారి, శ్రీనివాసరావు, కె.సీతాంబయామ్మ (భర్త లేటునాగభూషణరావు) కె.సురేష్, రాయల వేంకటేశ్వరరావు, రాయల రఘు, కూచిపూడి బాపలాలక్ష్మి (భర్త కోటేశ్వరరావు) రాణి కమలాదేవి, దిగ్విజయ్ చంద్రదేవ్ బంజ్, గడగొట్టుల్ సాంబశివరావు, హనుమశ్రీ, వరుణ్‌కుమార్, దాట్ల అభిషేక్‌సాయి (తండ్రి దాట్ల సుబ్బరాజు), గ్రంధి భరత మల్లిక రత్నకుమారి (భర్త (లేటు) మనోజ్‌కుమార్), గ్రంధి సింధూరి, గ్రంధి సాయికీర్తన, గ్రంధి దుర్గాకృష్ణ, సాయి సరయు, గ్రంధి కృష్ణకుమారి, ఆర్.వి.ఆర్ ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ ఎ.మల్లిఖార్జునావు (తండ్రి అప్పారావు)లు వున్నారు. అయితే వీరు సింగిల్ జడ్జి దగ్గర పొందిన అనుమతుల్ని డివిజన్ బెంచ్ రద్దు చేసింది. దీంతో దసపల్లా భూముల కథ మళ్ళీ మొదటికి వచ్చింది.

సోమవారానికి వాయిదా

అయితే రాణికమలాదేవి వేసిన కేసు విచారణను మాత్రం డివిజన్ బెంచ్ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. ఇందులో 2017 నవంబరులో ఈ భూములపై వున్న గెజిట్ నోటిఫికేషన్‌ను కోర్టు రద్దు చేసింది. దీన్ని అనుసరించే ఇప్పుడు దసపల్లా భూముల రిజిస్ట్రేషన్‌ను కోరుతూ కోర్టుల నుంచి ఉత్తర్వుల్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే రిట్ పిటిషన్ నెంబరు 154/2018 లో సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ ఒక్క తీర్పును డివిజన్ బెంచ్ రద్దు చేయలేదు. దీనిపై విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

పీఎన్‌బీ స్కాం..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంది. పీఎన్‌బీ స్కాంపై ఆయన్ను సీబీఐ ప్రశ్నిస్తోంది. సీబీఐ ఇప్పటి వరకు ఈ కేసులో 16 మందిని అరెస్ట్ చేసింది.

సీబీఐ అదుపులో గీతాంజలి గ్రూప్ వైస్‌ప్రెసిడెంట్

దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి సీబీఐ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గీతాంజలి గ్రూప్‌లో బ్యాంకింగ్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న విపుల్ చితాలియాను సీబీఐ అదుపులోకి తీసుకుంది. ఈ భారీ మోసానికి సంబంధించి అతడిని ప్రశ్నిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పీఎన్‌బీలో జరిగిన దాదాపు రూ.12,700కోట్ల భారీ మోసంలో ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీతో పాటు అతడి మామ గీతాంజలి గ్రూప్ అధినేత మెహుల్ ఛోక్సీలకు సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ ఈ మోసం వెలుగు చూడడానికి ముందే దేశం విడిచి వెళ్లిపోయారు. దీనిపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నత స్థానాల్లో పనిచేసిన పలువురు ఉద్యోగులను సీబీఐ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తోంది. తమ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న వారికి ఇక తాము జీతాలు చెల్లించలేమని, వేరే ఉద్యోగాలు చూసుకోవాలని ఇప్పటికే నీరవ్, ఛోక్సీలు తమ ఉద్యోగులకు వెల్లడించిన విషయం తెలిసిందే.

BUSINESS OFFER
Commodityes మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to20 % . ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

సమ్మర్ కోర్సులు
- బ్యూటిషియన్
- ఫ్యాషన్ డిజైనింగ్
- టైలరింగ్
- హోటల్ మేనేజ్‌మెంట్
- ప్రీ-ప్రైమరీ టీచింగ్ ట్రైనింగ్ (మాంటిస్సోరి)
- ఎమ్.ఎస్.ఆఫీస్
- కంప్యూటర్ హార్డ్‌వేర్

DTP & Photoshop
Tally-ERP 9 C,C++
- సెల్ రిపేరింగ్

RAJIVE INSTITUTE
94403 01948
11505 6/3 - 13/3

10న చేతి రాతపై అవగాహన సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన చక్కని చేతిరాతపై ప్రముఖ చేతివ్రాత నిపుణుడు, గ్రాఫాలజిస్ట్ మహ్మద్ దావూద్ అవగాహన కల్పిస్తారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటలకు వరకు జరిగే అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, నగరవాసులు పాల్గొనవచ్చునని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. సదస్సులో ఆసక్తి కలిగిన వారు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 96180 90786 నంబరులో సంప్రదించాలన్నారు.

సమ్మె విరమించిన జూనియర్ వైద్యులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చిన జూనియర్ డాక్టర్లు తమ ఆలోచనలను రెండురోజుల పాటు వాయిదా వేశామని, ఈనెల 5వతేదీన మంత్రి కామినేని శ్రీనివాస్ ఇచ్చిన హామీల మేరకు సమ్మె విరమించినట్లు విశాఖ జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. కేజీహెచ్ ఆవరణలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే ఈనెల 8వతేదీనుంచి సమ్మెకు దిగుతామన్నారు. 2009నుంచి 2015 వరకు ప్రతి రెండుసంవత్సరాలకు 15శాతం చొప్పున ఏరియర్స్ పెంచుతామని జీవో వుందని కాని ఇప్పటివరకూ అమలుచెయ్యలేదన్నారు. ఫిబ్రవరి 14తేదీన వైద్యుల సమస్యల పరిష్కారానికి కమిటీలో నిర్ణయాలు తీసుకుని ఫిబ్రవరి 3 లోగా ఏరియర్స్ బకాయిలు చెల్లిస్తామని, 28తేదీ లోగా 2016-17 కుగానూ 15శాతం పెంచుతామని హామీ ఇచ్చారని ఇంతవరకూ అమలుచెయ్యలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరోగ్య వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డిఎంఈ, ఆంధ్రప్రదేశ్ వైద్యవిద్యాపరిషత్ అధ్యక్షుడు, ఎన్‌టీఆర్ యూనివర్సిటీ వైస్‌చాన్సిలర్, ఏపీ జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షుడు కమిటీలో సభ్యులుగా వుంటారని తెలిపారు. వైద్యవిద్యార్థి పీజీ అయిన వెంటనే రిజిస్ట్రేషన్ చెయ్యాలని మెడికల్ కన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలున్నప్పటికీ ఏపీ మెడికల్ కౌన్సిల్ దానిని అమలుచెయ్యడం లేదన్నారు. ఒక్క సంవత్సరం సీనియర్ రెసిడెన్సీ విధులు నిర్వర్తించాకే చేస్తాం అని ప్రభుత్వం చెప్పడం దారుణ మన్నారు. డాక్టర్స్ పల్లెలకు వెళ్లి వైద్య చెయ్యరంటున్నారని ప్రభుత్వాలు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని నోటిఫికేషన్ విడుదల చేస్తే ఎంతమంది పనిచేయ్యడానికి సిద్దంగా వున్నామో తెలుస్తోందని, తామంతా ఉద్యోగాలు చెయ్యడానికి సిద్దంగా వున్నామన్నారు. జూనియర్ డాక్టర్ల అరియర్స్ వగైరాలు అన్‌ప్లాన్డ్ బడ్జెట్ ద్వారా కాకుండా ప్లాన్డ్ బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కోరారు. విశాఖ వైద్యులకు గత సెప్టెంబర్ నుంచి ఏరియర్స్ ఇవ్వడంలేదని తక్షణమే బకాయి పడ్డ ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



కేజీహెచ్‌లో ధర్నా చేస్తున్న జూనియర్ డాక్టర్లు

రోడ్డురవాణా సవరణ బిల్లు రద్దు చెయ్యాలి

సీఐటీయూ అధ్యక్షుడు నర్సింగరావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రోడ్డురవాణా రంగంలో అన్ని రకాల వాహన యజమానులను కష్టాలకు గురిచేసే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేసిన రోడ్డురవాణా సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదానికి సిద్దంచేశారని తక్షణమే సవరణబిల్లును రద్దు చెయ్యాలని సిఐటియూ అధ్యక్షుడు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికులు సిఐటియూ అద్వర్యంలో ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా నగరంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. సరస్వతీపార్కు జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సు మీదుగా జీవిఎంసీ గాంధీ విగ్రహం వరకూ జరిగిన ర్యాలీలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మోటారు కార్మికుల కష్టాన్ని దోచుకుని వారిని జైలుపాలు చేసేవిదంగా కొత్తబిల్లువుందన్నారు. ప్రమాదం సంభవిస్తే 7సంవత్సరాలు జైలుశిక్ష, హెల్మెట్ లేకపోతే రూ.2500 జరిమానా, సిగ్నల్ దాటితే లైసెన్సు రద్దుచెయ్యడం తదితర కఠినమైన అంశాలు బిల్లులో చేర్చడం దారుణమన్నారు. పెట్రోలు, డీజిల్‌లను జిఎస్‌టీ పరిధిలోకి తెచ్చి ధరలు తగ్గించాలన్నారు. రవాణా కార్మికుల డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ తదితర వాటికి 10శాతం వరకూ రేట్లు పెంచారన్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించంలేదని ఆవేధన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో రోడ్డుట్రాన్సుపోర్టు వర్కర్లసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.ఏ. సుభాన్, నగరకార్యదర్శి జి.అప్పలరాజు, సిఐటియూ నగరప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు అధికసంఖ్యలో మోటారుట్రాన్సుపోర్టు కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

నగదు రహిత లావాదేవీలతో నగర అభివృద్ధి వేగవంతం

గాజువాక : న్యూస్‌లీడర్ ప్రపంచ స్థాయిలో నగదురహిత లావాదేవీలు అమలు అవుతున్న నేపధ్యంలో విశాఖలో కూడా నగదురహితం అమలు కావాలని జీవియంసి ఎడిసి ఫైనాన్స్ విభాగం అధికారి ఎస్ఎస్ వర్మ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైజాగ్ డిజిటల్ ధన సంకల్ప ప్రాజెక్టు అద్వర్యంలో జీవియంసి జోన్-5 నుండి పాత గాజువాక కూడలి వరకూ ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతీ ప్రభుత్వ ఫైనాన్స్ లావాదేవీలు, ప్రజల వద్ద నుండి వస్తున్న పన్నులు చెల్లింపు లావాదేవీలు నగదురహితంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ఇప్పటి వరకూ 35 శాతం మాత్రమే నగదురహితం అమలు జరుగుతుందని దీన్ని వంద శాతానికి పెంచవలసిన భాధ్యతలు ప్రతీ ఒక్కరిపై ఉన్నాయని తెలిపారు. నగదురహితంతోనే దేశం, రాష్ట్రం, జిల్లాలు, ప్రగతి పధంలో నడుస్తాయని తెలిపారు. బ్యాంకుల్లో నగదు రహిత లావాదేవీలు జరుగుతున్నాయని ప్రచారాలు చెయ్యాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ అదికారులు, సిబ్బంది పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

ఏపీఎంఎఫ్ డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్(ఎపి.ఎం.ఎఫ్) డైరీని జాయింట్ పోలీస్ కమిషనర్ దాడి నాగేంద్ర కుమార్.మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాటం చేసేందుకు ఎపి.ఎం.ఎఫ్ ముందుండాలని, ఈ యూనియన్ అందరిలోనూ మంచి పేరు తెచ్చు కోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపి.ఎం.ఎఫ్ నాయకులు దొండా రమేష్, అశోక్,కిషోర్, పల్లా రాజుబా బు,సత్య, అజయ్,బాలక ృష్ణ తదితరులు పాల్గొన్నారు,

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ఛలో సొదా విజయవంతం చేస్తాం
- విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ 7వ తేదీన ఛలో సౌదా కార్యక్రమాన్ని అడ్డుకోవాలని నాయకులు ముందుగా అరెస్టులు చేయడం అన్యాయమని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు మండిపడ్డారు. ఎట్టి పరిస్థితిలలోనైనా తమ పోరాటం విజయవంతం చేస్తామని, ఖచ్చితంగా విజయవాడకు తరలివెళ్ళి విద్యుత్ సౌదాను ముట్టడిస్తామని తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు పడాల రమణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు ఇతర కార్మిక సంఘాలు కూడా మద్దతు ఇస్తున్నాయని, సిఐటీయూ, ఎఐటీయూసీ నాయకులును ముందస్తు అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఉగ్రవాదులను అరెస్టులు చేసే విధంగా పోలిసులు ఇళ్ళల్లో సోదాలు చేసి అరెస్టులు చేయడం తగదన్నారు. గత 15రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక దీక్షలు, నిరహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం దిగిరాకపోవడంతో రాష్ట్ర నాయకులు పిలుపు మెరకు విశాఖ నుండి తరలివెళ్ళడం జరుగుతుందని అన్నారు. అరెస్టులు, నిర్భందాలుతో పోరాటాన్ని ఆపలేరని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో సిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల గోవింద్, తదితరులు అరెస్టు చేశారని తెలిపారు.

విజయసాయిరెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రజలకు వాస్తవాలు చెప్పడానికి ఏర్పడిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని, పెయిడ్ ఆర్టిస్టులుగా అభివర్ణించి విజయసాయిరెడ్డి మాట్లాడిన తీరును లోక్‌సత్తా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. మంగళవారం పార్టీ సిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశామని, బీజేపీ చెయ్యలేదు నిధులు లేవని తెలుగుదేశం ప్రజలను గందరగోళంలోకి నెట్టివేసిన సందర్భంలో జనసేన నేత పవన్ కల్యాణ చొరవతో జాయింట్ ఫ్యాక్టఫైండింగ్ కమిటీ ఏర్పడిందని, కాని విజయసాయిరెడ్డి ప్రజల మనోభావా లను గుర్తించకుండా వారి కోసం ఏర్ప డిన కమిటీ సభ్యులను పెయిడ్ ఆర్టి స్టులు అని మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. విజయసాయిరెడ్డి తనకున్న అలవాట్లను అందరికీ అంటిస్తున్నారని జేఎఫ్‌సీలో జెంటిల్‌మెన్లు ఉన్నారుగానీ, ప్రతివారం కోర్టులకి వెళ్లేవారు లేరని ఎద్దేవా చేశారు. ఆయన తెరచాటు వ్యవ హారాలు చెయ్యడంలో గొప్ప సిద్ధహస్తు డనే విషయం ప్రజలందరికీ తెలుసని, ప్రతిపక్షం విఫలం అవ్వడం వలనే జేఎఫ్‌సీ ఏర్పాటు చేయ్య వలసి వచ్చిందని విషయం గ్రహించాలన్నారు. మాజీ ఐఏఎస్ అధికారుల పద్మనాభయ్య, ఐబీఆర్ కృష్ణారావు, డా॥ జయప్రకాశ్‌నారాయణ, తోగ చంద్రశేఖర్ లాంటి వారిని పెయిడ్ ఆర్టిస్టులు అనడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని విజయసాయిరెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు ఎంఎస్ఎన్ మూర్తి, పడ్డి హరిగణేష్, పక్కి శంకర్, గౌరీ శంకర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జీ

జర్నలిస్టులకు ఇళ్ళు కేటాయించాలి

ఏపీయూడబ్ల్యూజే

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జర్నలిస్టుల ఇళ్ళకేటాంయిపుపై బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు ఆర్. రామచంద్రరావు హెచ్చరించారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మంగళవారం ఏపీయూడబ్ల్యూజే అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టుల అందరికి 3 పడకల ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అలాగే ఎక్ర *డేషన్ జర్నలిస్టులకు 2005లో కేటాయించిన సమస్యను ఇప్పటికి పరిష్కరించ లేదన్నారు. అనేక సార్లు ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిం దన్నారు. ఇప్పటికైన జర్నలిస్టుల సంక్షేమానికి 50 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్ళ నిర్మాణానికి 200 కోట్లు బడ్జెట్ సమావేశాల్లో కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రమోహన్, కిల్లి ప్రకాష్, మెట్ట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

స్వర్ణకార నూతన సంఘం ఎన్నిక

గాజువాక : న్యూస్ లీడర్ స్వర్ణకారులు సమాజంలో పడుతున్న ఇబ్బందులనుండి కాపాడేందుకు నూతనంగా ఎన్నిక కాబడిన సంఘం కృషి చేస్తుందని నూతనంగా సంఘానికి అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన దొంక నానాజి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణకార సంఘానికి సోమవారం గాజువాకలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షు డిగా దొంకనానాజి, సెక్రటరీగా గుంటపల్లి ప్రసాద్, కోశాధికారిగా గొర్ల నానాజి ఎన్నికై య్యారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం అనంతరం నూతన కార్యవర్గం నేతలు మాట్లాడుతూ గతంలో స్వర్ణకారులంటే సమాజంలో విలువలు ఉండేవని గుర్తు చేసారు. దానికి ప్రదానకారణం ప్రతీ వ్యక్తి బంగారు ఆభరణాలు స్వయంగా చేయించుకునేవారని తెలిపారు. మారుతున్న కాలానుగుణంగా ఎక్కడికక్కడ షాపింగ్ మాల్స్‌లో స్వర్ణ ఆభరణాలు అమ్మకాలు జరుగుతున్నా యని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో స్వర్ణకారులు రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు స్వర్ణకారులను ఆదుకోవలసిన భాద్యత ఉందని తెలిపారు. స్వర్ణకార కుటుంభ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందించాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించాలని తెలిపారు. రానున్న రోజుల్లో స్వర్ణకార సమస్యల పరిస్కారానికి అలుపెరుగని పోరాటాలు చేయనున్నట్లు నూతన కమిటీ తెలిపారు.

సెజ్ రోడ్డులో రోడ్డు ప్రమాదం

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ మండల కేంద్రం అచ్యుతపురం సెజ్‌రోడ్డులో మంగళవారం తెల్లవారుజామున 5.30.లకు ఈ రోడ్డు ప్రమాదం జరిగింది జంగాలపాలెం నుంచి పిక్క లోడుతో అతివేగంగా వస్తున్న లారీ సెజ్‌లో ఆగివున్న లోడు టిప్పర్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం దెబ్బ తినడంతో పాటు లారీ క్లీనర్ భాస్కర్ స్వల్పగాయాలు పాలవడంతో ఎన్టీఆర్ ఆస్పత్రి అనకాపల్లి 108వాహనంలో తరలించారు చికిత్స అందించారు ఈ కాణరంగా సెజ్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి



ప్రమాదానికి కారణమైన టిప్పర్

ఇందిరానగర్2 లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



కంచరపాలెం, న్యూస్‌లీడర్: జీవిఎంసీ 37వ వార్డు పరిధి ఇందిరానగర్ 2లో రూ.5 లక్షల రూపాయాల విలువగల సీసీ రోడ్డుకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ మేరకు టీడీపీ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు కొబ్బరికాయ కొట్టి ఆయన చేతులు మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ఉపయోదపడే ఈ మార్గంకు సీసీ రోడ్డు రావడం ఆనందాయకమని వెల్లడించారు. ప్రభుత్వం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జన్మ భూమి సభ్యులు రొంగలి మహేశ్వరరావు, ఇందిరా నగర్ 2 గ్రామ అధ్యక్షుడు సిహెచ్. సూర్యరావు, మహిళ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ వద్ద వైఎస్‌ఆర్ టీయూసీ ధర్నా


ధర్నా చేస్తున్న వైఎస్‌ఆర్ టీయూసీ నేతలు

గాజువాక : న్యూస్ లీడర్ రాష్ట్ర వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక వైసిపి ఇంచార్జ్ తిప్పల నాగిరెడ్డి నాయకత్వం వహించగా ఉక్కు వైఎస్‌ఆర్‌టియూసి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌టియూసి జనరల్ సెక్రటరీ వైమస్తానప్ప, నాయకులు మార్పుపూడి పరదేశి తది తరులు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యే క హెూదాను కేంద్రం ఇచ్చే వరకూ వైఎస్‌ఆర్‌సిపి పోరాడు తూనే ఉంటుంద ని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిట్టా రెడ్డి, బ్రహ్మాయ్య, ఎన్నేటి రమణ, కాకర వెంక టరావు, సంపగి ఈశ్వరరావు, కర్రి దాలి నాయుడు, బిపి రెడ్డి, శ్రీనివాస్, తిప్పల గురుమూర్తి పాల్గోన్నారు.

ఘనంగా పైడితల్లి అమ్మవారి జాతర

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించు పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 41వ వార్డు రామ్మూర్తి పంతులుపేట అమ్మవారి గ్రామదేవత అయిన కోరినవారికి వరాలిచ్చే కల్పవల్లిగా సంతానలక్ష్మిగా పైడిమాంబ అమ్మవారు విరాజిల్లుతున్నారు. కొన్నేళ్లుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడి స్థానిక ప్రాంత ప్రజలు తమ ఇలవేల్పుగా గ్రామ దేవతగా పైడిమాంబ అమ్మవారిని కొలుస్తారు భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే కోరికలు నెరవేరుతాయని ఇక్కడి వారికి నమ్మకం. తొలుత తొలేళ్ల సంబరం అనంతరం ప్రధాన జాతర ఆలయ కమిటీ సభ్యు అమ్మవారిని దర్శించుకున్న వారిలో శరగడం రాజశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కోరిబిల్లి వెంకటరావు, ఉపాధ్యక్షులు కోరుబిల్లి సత్యన్నారాయణ, రంజిత్, పెంటకోట సత్యారావు కోరిబిల్లి శ్రీనివాస రావు, మద్దాల వెంకటప్పారావు, మళ్ల నాగేంద్ర, మళ్ళా నాగేంద్ర సరకు మూర్తి వేగి మిథున్ కోరుబిల్లి జగదీశ్వరరావు, పెంటకోట శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న ఆలయ కమిటీ సభ్యులు

అంతా... మా ఇష్టం

- కట్టిస్తాం.... కూల్చేస్తాం
- జోన్ -4 టౌన్ ప్లానింగ్ విభాగం బరితెగింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి ..
- ఏసీపీ రాజేశ్వరరావు సరెండర్ ..

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: జీవీఎంసీ జోన్ 4 లో ఇళ్లు కట్టాలన్నా, కూల్చాలన్నా జోన్ -4 టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇష్టానుసారమే జరగాలి. అదనపు అంతస్తుల నిర్మాణాలతో సహా పాత భవనాలపై పలు అంతస్తులను యధేచ్ఛగా నిర్మించుకోవాలన్నా మరో చోట కనీస రహదారి కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టాలన్నా వారిని ప్రసన్నం చేసుకుంటే అంతా ఆఘమేఘాలపై జరిగిపోతాయి.జోన్ పరిధిలో సాకేతపురం, కరాసా, 104 ఏరియా, కంచరపాలెం, బాపూజీనగర్ పలు ప్రాంతాల్లో ఇటీవలే నిర్మాణదారులు బహుళఅంతస్తుల నిర్మాణాలు చేపట్టారు .అయితే ఓ పాత భవనానికి దానిమీద నిబంధనల ప్రకారం ఒక ఫ్లోరు వేయాలంటే పాత భవనాన్ని తొలగించి నిర్మాణం చేపట్టాలి .అనుమతులు లేకుండా మరో అంతస్తు వేసేందుకు పాత భవనంపై అదనపు నిర్మాణం చేపట్టేందుకు ఇప్పుడు వరకు భారీగా ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీనికి తోడు అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు,అధికారుల అండదండలతో అదనపు అంతస్తులకు టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం పలుకుతున్నారు . ఒక్కొక్క భవనానికి ఆ భవన విస్తీర్ణం బట్టి లక్షల్లో వసూలు చేస్తున్నారని బహిరంగగానే చెబుతున్నారు.ఈ వ్యవహారంలో బిల్డర్ ఆ పార్టీ నేత అయిన సన్నిహితుడికి సొమ్ము చెల్లించవలసిందే. అదే స్థాయిలో బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌లు, ఏసీపీలు భారీగా వసూళ్లు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి .ఇదిలా ఉండగా బిల్డింగ్ యాజమానులు, బిల్డర్లు ఇదే విషయాన్ని పరిపరి విధములుగా చెప్పుకుంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులు నిర్మిస్తున్న అపార్టుమెంట్లు రెసిడెన్షియల్ ప్రాంతంలో కమర్షియల్ భవనాలు వాటిపై అదనంగా మరో అంతస్తుల నిర్మాణాలు ఇవన్నీ కేవలం ఏసీపీ కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాల్ని నిర్మాణదారులు చెప్పడం విశేషం. కనీసం సెట్‌బ్యాక్ లేకుండా ప్లాన్ అనుమతులు ఎలా ఇస్తున్నారో అర్థం కావడంలేదని స్థానికులు వాపోతున్నారు ఈ విధంగా టౌన్ ప్లాన్ సిబ్బంది వ్యవహరించడంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల రూపాయలు గండి కొడుతోంది. ఇటీవల ఫిబ్రవరి 27 మాధవధారలో బహుళ అంతస్తుల నిర్మాణం జరిగింది.దీనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తడంతో ఆ నిర్మాణాలను ఏసీపీ నేతృత్వంలో కూల్చి వేశారు. దీనికి సంబంధించి కాలనీ లో ఉన్న ఓ సీనియర్ టీడీపీ నేత కలుగ జేసుకోవడంతో , ఒక ప్రజాప్రతినిధి జీవీఎంసీ అధికారులపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. మొత్తానికి ఏసీపీ జీవీఎంసీకి సరండర్ చేయడంపై మాధవధార, జోన్ పరిధి ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలకు నిదర్శనం అని తెలుస్తోంది. జీవీఎంసీ 4 జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాజేశ్వరరావు (ఏసిపిని) జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్ ఈ నెల 3వ తేదీన సరెండర్ చేశారు. తక్షణం ఆయన వద్ద రిపోర్టు కావాలని ఆదేశించారు. ఈమేరకు ఆయన స్థానంలో భీమిలి ఏసీపీ మధుసూధనరావును ఇన్‌ఛార్జ్‌గా నియమించడం గమనార్హం.



సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
బుధవారం 7-3-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

బ.షష్ఠి రా. 2:02 వరకు
విశాఖ రా. 12:22 వరకు
వర్జ్యం రా. 2:50 నుండి 4:32 వరకు
దు.ము. ప.11-35 నుండి 12-33 వరకు
రా.కా. ప. 12-00 నుండి 1-38 వరకు

ప్రాంతీయ కూటమి

ప్రాంతీయ పార్టీలలో ములాయం, లాలూ, కరుణానిధి, పవార్ (జాతీయ స్థాయి ప్రాంతీయ నేత) వంటి పాత నాయకులు వెళ్ళి కొత్తతరం ముందుకువచ్చింది. ఈ కొత్త తరాన్ని నడిపించేఆమోదయోగ్యమైన నేత లేరు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ పిలుపునకు త్సాహజనకమైన స్పందన వస్తున్నది. తెలంగాణ ఉత్తర దక్షిణాల సంగమ స్థలి. కేసీఆర్ హిందీ, ఇంగ్లిష్ భాషలలో దిట్ట. ఉత్తరాది, దక్షిణాది నాయకుల సౌహార్దతను పొందగల యోగ్యులు. కేసీఆర్ కేంద్ర బిందువుగా ప్రాంతీయ కూటమి ఆవిర్భవించడం చారిత్రక అవసరం. బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పడాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు అత్యంత ప్రాధాన్యం గలది. కేసీఆర్ ప్రకటన రెండు జాతీయ పార్టీల పట్ల లేదా కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపైన విసుగుపుట్టి ఆవేశంతో చేసింది కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ ప్రజల సమస్యకు రాష్ట్ర ఏర్పాటే శాశ్వత పరిష్కారమని ఏ విధంగానైతే విశ్లేషణ చేసి నిర్ధారించుకొని ఉద్యమించారో, ఇప్పుడు కూడా అదేవిధంగా దేశ సమస్యలు పరిష్కరించడానికి, రాష్ట్రాల ఆకాంక్షలు తీర్చడానికి తార్కిక పరిష్కారంగా జాతీయ రాజకీయాలకు కొత్తరూపు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. దేశ రాజకీయాలను మార్చాలని పిలుపు ఇచ్చిన సందర్భంగా కేసీఆర్ లేవనెత్తిన అంశాలు ఆలోచించదగినవి. అధికార కేంద్రీకరణ మూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి. విదేశాంగం, రక్షణ వంటి అంశాలు కేంద్రం నిర్వహించడంలో ఔచిత్యం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో స్థూల దిశానిర్దేశం చేయవచ్చు. కానీ రాష్ట్రాల స్థాయిలో నిర్వహించుకోదగిన అనేక అంశాలను గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల పాలనావ్యవస్థ కుంటుపడిపోతున్నది. రాష్ట్రాల మధ్య నదీజలాలు పంపిణీ చేయడానికి ఏండ్లకొద్ది కాలయాపన జరుగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే. ఢిల్లీలోని పార్టీ పెద్దలు నయా జమీందారుల్లా వ్యవహరిస్తారని జాతీయ రాజకీయపక్షాల్లోని సీనియర్ నాయకులు వాపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రులు ప్రధానిని కలువలేక తిరిగివచ్చిన ఉదంతాలున్నాయి. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి గత డ్బై ఏండ్లుగా పాలనా వ్యవస్థ మొద్దుబారిపోవడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉద్యమాలు చెలరేగుతున్నాయి. వ్యవస్థలు విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కేసీఆర్ సూచించినట్టు ప్రాంతీయ పార్టీలు ఏకమై, సహకార సమాఖ్య నిర్మాణం దిశగా అడుగులువేయడం తక్షణావసరం. దేశానికి సమాఖ్య స్వరూపం ఇవ్వడమే ప్రాంతీ య పార్టీల అంతిమ లక్ష్యం కాదు. దేశ సమస్యలను మౌలిక పరిష్కారాలు సాధించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి ఆయువుపట్టు అయి న వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించాలని సూచించారు. కేంద్ర పాలకులు ఇంతకాలం వ్యవసాయరంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేశారు. ఉత్తరాదిన రాజస్థాన్, హర్యానా మొదలుకొని ఉత్త రప్రదేశ్ వరకు జాట్లు భారీ ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. ఇప్పటికీ ఉత్తరాదిన జాట్ వర్గం కుతకుతలాడుతున్నది. గుజరాత్‌లో పటేల్‌వర్గం, మహారాష్ట్రలో మరాఠాలు ఆందోళన బాట పట్టారు. తమిళనాడులో జల్లికట్టు ఆందోళనకు కారణం రైతువర్గంలోని అసంతృప్తి కారణమనే అభిప్రాయం ఉన్నది. అనేక కరువు పీడిత ప్రాంతాల్లో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇంతటి తీవ్ర సంక్షోభాన్ని కేంద్ర పాలకులు ఆశ్చర్యకరం. ఈ నేపథ్యమే తెలంగాణ నమూనాను ముందుకు తెస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మౌలిక సమస్యల పరిష్కారానికి పూనుకున్నారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడం, నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, భూరికార్డుల ప్రక్షాళన, భూసార పరీక్షలు, రైతుల రుణమాఫీతోపాటు, పెట్టుబడి తోడ్పాటు, గిడ్డంగుల నిర్మాణం వ్యవసాయాధికారుల సలహాలు మొదలైనవన్నీ వ్యవసాయ సంక్షోభాన్ని తీర్చడానికి చేపట్టిన చర్యలే. రైతు సమితులు, పంటకాలనీల ఏర్పాటు, పంటకొనుగోలు- ప్రాసెసింగ్ వ్యవస్థ నిర్మాణం మొదలైనవన్నీ రైతు సాధికారతకు బాటవేసేవే. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో వస్తున్న మార్పు దేశానికి ఆదర్శప్రాయమైంది. తెలంగాణలో చేపట్టిన విప్లవాత్మక మార్పులను ప్రాంతీయ రాజకీయ శక్తుల తోడ్పాటుతో దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలను ఒక రాష్ట్రంగా ఒంటరిగా పరిష్కరించుకోలేని క్రమంలో సమిష్టి యత్నానికి పూనుకోవలసి వస్తున్నది. జాతీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ కూటమి ఏర్పడాలనే ప్రయత్నం ఎంతో కాలంగా సాగుతూనే ఉన్నది. వీపీసింగ్ వంటి ఉన్నతస్థాయి నాయకుడు కేంద్ర బృందంగా సాగి న ప్రయోగం కొంతకాలం నిలిచి స్ఫూర్తిదాయకమైంది.

త్రిపుర ఫలితాలు

ఈశాన్య రాష్ట్రాల ఫలితాల్లో కాషాయ దళాలన్నీ అమితోత్సాహంతో మునిగి తేలుతు న్నాయి. ముఖ్యంగా త్రిపురను గెలుచుకోవడం తనకు అంతులేని ఆనందాన్నిచ్చిందని ప్రధాని మోడీ ఉబ్బి తబ్బిబ్బై పోతున్నారు... కానీ ఈ గెలుపు కోసం వారు అనుసరించిన వ్యూహాలు, అనైతిక పోకడలే ఆందోళనకరం. ఎవరు అవునన్నా కాదన్నా త్రిపురలో గెలిచిందెవరయినా ఓడింది మాత్రం ప్రజలు. ప్రజాస్వామ్య విలు వలే...! తమకు ఏ మాత్రం సంస్థాగత పునాది లేని నేలమీద, దేశంలోనే అతిచిన్న రాష్ట్రంలో అధికారం సాధించడాన్ని బీజేపీ ఎందుకింత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది...? దాన్ని సాధించడా నికి ఏది కోల్పోవడానికైనా ఎందుకు తెగించిం ది....!! ఎందుకంటే అక్కడ తమకు నిజమైన ప్రత్యామ్నాయం ఉంది. దానిని నిర్మూలించాలి. అందుకే ఇంతటి బరితెగింపు...! అందుకే ఫలితాలు వచ్చిన మరుక్షణం దాడులు, విధ్వంసాలకు పాల్పడ్డారు. ఇంకా దాడులు కొనసాగుతు న్నాయి. మాణిక్‌సర్కార్ రాష్ట్రం విడిచి వెళ్లాలన్నం త వ్యాఖ్యలకు బీజేపీ నేతలు తెగబడ్డారు.



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పాల్గొనడం తప్పుకాదు. గెలవాలని కోరుకోవడమూ తప్పుకాదు. అది ప్రతి రాజకీయపార్టీ హక్కు. కానీ తమను ప్రజలు ఎందుకు గెలిపించాలో, తమకు అధికారమిస్తే ఎలా అభివృద్ధి చేస్తారో, అందుకు ఏ విధానాలను అవలంబిస్తారో, రాష్ట్రంలోని సమస్యలేమిటో, వాటి పరిష్కారానికి తమ ప్రణాళికలేమిటో కూడా ప్రజలకు వివరించాలి. తమ మానిఫెస్టోని ప్రకటించాలి. కానీ బీజేపీ త్రిపురలో మానిఫెస్టోయే లేకుండా ఎన్నికలకు దిగడం గమనార్హం...! కేవలం అధికారమే లక్ష్యంగా విలువలను వదిలేసింది. గత శాసనసభ ఎన్నికల్లో త్రిపురలో బీజేపీ ఒక్క సీటు కూడా గెలువకపోగా అన్నిచోట్లా డిపాజిట్లు కోల్పోయి కేవలం 1.54 శాతం ఓట్లతోనే సరిపెట్టుకుంది. అలాంటిది ఇప్పుడు ఏకంగా 43 శాతం ఓట్లతో అధికారాన్ని ఎలా సాధించింది. ...? నిజానికి వామపక్షాల ఓటు బ్యాంక్ చెదిరిందేమీ లేదు. కేవలం 45శాతం నుండి 42.7 శాతానికి తగ్గింది. కానీ గత ఎన్నికల్లో 35శాతం ఉన్న కాంగ్రెస్ ఓటుబ్యాంకు తుడిచిపెట్టుకుపోయింది. కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలంతా ఇప్పుడు బీజేపీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. అంటే తమ అధికార, ఆర్థిక బలంతో కాంగ్రెస్‌తో పాటు ఇతర వామపక్షేతర పార్టీల నేతల్ని, శ్రేణుల్ని టోకున కొనేశారని అర్థమవుతూనే ఉంది. ఇంతకంటే దివాళాకోరుతనం ఏముంటుంది...?


ఇక బీజేపీకి కలిసొచ్చిన మరో అంశం అనైతిక పొత్తులూ అవకాశవాద రాజకీయాలూ. నోరు విప్పితే దేశభక్తి, జాతీయ సమైక్యత, ఉగ్రవాద నిర్మూలన గురించీ మాట్లాడే బీజేపీ త్రిపురలో గెలుపు కోసం వాటన్నిటికీ తిలోదకాలి చ్చింది. ఇందుకోసం పలు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న వేర్పాటువాద సంస్థ ఐపీఎఫ్‌టీతో జతకట్టింది. లెఫ్ట్ వ్యతిరేక ఓటును సమీకరించ డానికి ఎంతటి అనైతికతకూ, అవకాశవాదానికైనా దిగజారడానికి సిద్ధపడింది. ఒకవైపు త్రిపురలో ప్రత్యేక గిరిజన రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్న వివాదాస్పద ఐపీఎఫ్‌టీతో పొత్తు కొనసాగిస్తూనే మరోవైపు రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న బెంగాలీల ఓట్లను కోల్పోకుండా ఉండడానికి ప్రత్యేక రాష్ట్రానికి మేం మద్దతివ్వం అని చెప్పింది. బీజేపీ ద్వంద్వ నీతికి, త్రిపురలో అది అనుసరించిన అనైతిక, అవకాశవాద రాజకీయాలకు ఇంతకన్నా నిదర్శనం ఇంకా ఏం కావాలి....!?

గత 25 ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వాల ఆదరణ లేకపోయినా, అభివృద్ధికి అవసరమైన కనీస నిధులను కూడా ఇవ్వకుండా అవి కక్ష గట్టినా, వామపక్ష ప్రభుత్వం తమ నీతివంతమైన పాలనతో, ప్రజానుకూల విధానాలతో, అకుంఠి ·తమైన త్యాగాలతో త్రిపురను తీర్చిదిద్దింది. ప్రత్యామ్నాయ విధానాలతో, త్రిపురను తీర్చిది ద్దింది. దేశానికే ప్రత్యామ్నాయ విధానాలతో కూడిన ఒక రాజకీయ విధానాన్ని అందించాయి. దీనిని రూపుమాపేందుకు గత మూడేండ్లుగా బీజేపీ సంఘ్‌పరివార్‌లు తమ కుయుక్తులు సాగిస్తూనే ఉన్నాయి. తెరవెనుక ఆరెఎస్సెస్ తెర ముందు బీజేపీలు ఈ వామపక్ష కోటను బద్దలు కొట్టడానికి పన్నాగాలు పన్నుతూనే ఉన్నాయి. గడిచిన మూడేండ్లుగా పోలింగ్ కేంద్రాల స్థాయిలో ఓటరు జాబితాలోని ప్రతి 60 మందికి ఒక పన్నా ప్రముఖ్‌ను నియమించి క్షేత్రస్థాయిలో మత ప్రాతిపదికన ఓటర్లను కేంద్ర మంత్రాంగమంతా పదే పదే త్రిపురలో పర్యటిస్తూ తమ అవకాశవాద రాజకీయాలకు పాదులువేస్తూ వచ్చారు. ఈ మూడేండ్లలో 52మంది మంత్రులు త్రిపురలోనే తిరు గాడటం గమనార్హం. ఇక ఈ ఎన్నికల్లో వ్యూహకర్తల నుంచి కార్యకర్తల దాకా దేశం మొత్తం నుంచి తమ శక్తి యుక్తులన్నిటినీ సమీకరించి త్రిపురలో మోహరించారు. ఎన్నికల సందర్భంగా 25మంది కేంద్రమంత్రులు, వందమంది ఎంపీలు, ఎమ్మెల్యేలు త్రిపురలో తిష్టవేశారు. ప్రధాని మోడీ నుండి అధ్యక్షుడు అమిత్‌షా వరకూ పార్టీ, ప్రభుత్వ నేతలందరూ ఇంత చిన్న రాష్ట్రంలో అన్ని సభలు నిర్వహించడం అనూహ్యం. మితిమీరిన అధికార దుర్వినియోగం, అంతులేని ఆర్థిక, అంగబలాల్ని ఉపయోగించి ఇతర పార్టీల వారినీ తమలో కలిపేసి, వారికి పదవులను ఎరవేసి, అంతిమంగా ప్రజలను ఏమార్చి త్రిపురను తమ వలలో వేసుకున్నారు. అందుకే ఈ గెలుపు ప్రజలిచ్చిన గెలుపని భావించలేము... ప్రజలను మరింత చైతన్యవంతులను చేయవలసిన ప్రాధాన్యతను ఈ ఘటన ముందుకు తెచ్చింది.

> **“ ఈ మూడేండ్లలో 52మంది మంత్రులు త్రిపురలోనే తిరు గాడటం గమనార్హం. ఇక ఈ ఎన్నికల్లో వ్యూహకర్తల నుంచి కార్యకర్తల దాకా దేశం మొత్తం నుంచి తమ శక్తి యుక్తులన్నిటినీ సమీకరించి త్రిపురలో మోహరించారు. ఎన్నికల సందర్భంగా 25మంది కేంద్రమంత్రులు, వందమంది ఎంపీలు, ఎమ్మెల్యేలు త్రిపురలో తిష్టవేశారు. ప్రధాని మోడీ నుండి అధ్యక్షుడు అమిత్‌షా వరకూ పార్టీ, ప్రభుత్వ నేతలందరూ ఇంత చిన్న రాష్ట్రంలో అన్ని సభలు నిర్వహించడం అనూహ్యం. ”**

సామరస్య పునరుద్ధరణ

బుద్ధుడు సందేశాలు



ఉభయ వర్గాల మధ్య వివాదం పరిష్కారం కాకుండానే బుద్ధుడు కోశాంబిని వదిలి వెళ్ళాడు. వివిధ ప్రదేశాలు తిరుగుతూ చివరికి శ్రావస్తి చేరాడు. ఈలోగా కోశాంబిలో భిక్షువుల మధ్య తగాదాలు ఇంకా ముదిరిపోయాయి. గృహస్థులైన బుద్ధుని అనుయాయులు ఇది చూచి కలత చెందారు. ఈ తగాదాల మారి భిక్షువులు సంఘానికి పెద్ద చీదరుగా ఉన్నారు. వీళ్ళ వలన మన అందరికి చేటురాక తప్పదు. వీళ్ళ అల్లరికి విసిగి వేసారి బుద్ధుడు వెళ్ళిపోయాడు. మరొక చోట ఉండాలని నిశ్చయించుకొన్నాడు. అందువలన ఈ భిక్షువులకు సహాయం చేయవద్దు. నమస్కారం కూడా పెట్టకూడదు. కాషాయ వస్త్రాలు కట్టడానికి వీరు అనర్హులు. వీళ్ళు బుద్ధుడు చెప్పినట్లు నడచుకొని ఆయన దయకు పాత్రులైన కావాలి. లేదంటే సన్యాసాశ్రమాన్ని విడిచిపెట్టి తమ ఇళ్ళకు తిరిగి పోవాలి అని తీర్మానించారు. అప్పటి నుంచి కోశాంబిలో భిక్షువులకు గృహస్థులైన బౌద్ధులు భిక్ష వేయడం మానివేశారు. వారికి సహాయం నిరాకరించడమే గాక. వారిని గౌరవించడం కూడా లేదు. ఇది భిక్షువులకు బాధ కలిగించింది. వాళ్ళు పశ్చాత్తాపం చెందారు. మనమంతా బుద్ధుని వద్దకు పోదాం. మన విభేదాలను పోగొట్టి ఆయనే పరిష్కారం చేస్తాడు అనుకొని ఉభయ వర్గాల వారు శ్రావస్తిలో ఉన్న బుద్ధుని వద్దకు చేరారు.

వారి రాకను సారిపుత్రుడు బుద్ధునికి తెలియజేశాడు. ఎప్పుడూ పోట్లాడుకొంటూ, వివాదాలతో, సంఘంలో చీలికలు తెచ్చిన కోశాంబి భిక్షువులు వచ్చారు. వారితో ఎలా వ్యవహరించమంటారో సెలవివ్వండి. అని అడిగాడు. సారిపుత్రాక్ష్మ వారిని నిందించ వద్దు అన్నాడు బుద్ధుడు. పరుషమైన మాటలు ఎవరికీ సంతోషం కలిగించవు. వాటి వల్ల ఎటువంటి ప్రయోజనమూ లేదు. ఉభయ వర్గాలకు వేర్వేరుగా వసతి చూపించు. వారి పట్ల నిష్పాక్షికంగా వ్యవహరించు. ఇరు వర్గాలు చెప్పేది ఓర్పుతో విను. ఇద్దరి వాదనలను జాగ్రత్తగా పరిశీలించి బేరీజు వేసిన వాడినే ముని అంటారు. రెండు పక్షాల వారు తమ అభిప్రాయాలను వెల్లడించిన తర్వాత, సంగం తన నిర్ణయాన్ని చెప్పి అందరి ఆమోదం పొందాలి. సామరస్యాన్ని పునరుద్ధరించినట్లు అప్పుడు ప్రకటించాలి. అని ఆయన వివరించాడు. 0

దిన ఫలాలు

బుధవారం -7-3-2018

మేషం: గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ధన లాభం పొందుతారు. వాహనయోగం ఉంది.

కర్కాటకం: నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

వృషభం: మిత్రులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఒడిదొడుకుల నుంచి బయటపడతారు. ఉద్యోగులకు స్థానచలనం ఉంది. విలువైన వస్తులాభం ఉంది.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. నూతన మిత్రులు పరిచయమవుతారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

కర్కాటకం: నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

సింహం: కుటుంబ సమస్యలు పరిష్కారం కావడంతో ప్రశాంతత పొందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలను తీసుకుంటారు. మిత్రుల నుంచి కీలక సమాచారం.

కన్య: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా వాటిని అధిగమిస్తారు. దీర్ఘకాలిక రుణాల నుంచి బయటపడతారు.

తుల: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరానికి డబ్బు అందుతుంది. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంతానానికి ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

వృశ్చికం: ప్రముఖులను కలుసుకుంటారు. రాజకీయ, కళారంగాల వారికి సన్మానయోగాలు ఉన్నాయి. ఆస్థి వివాదాలకు పరిష్కారమవడంతో లబ్ది పొందుతారు.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువుల వల్ల ఎదురైన ఒత్తిడి నుంచి బయటపడతాయి.

మకరం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. విలువైన వస్తువులు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు.

కుంభం: ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ఆరోగ్యం విషయంలో, వాహనాల నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

ఆరోగ్యం

అధిక బరువును తగ్గించే కీర దోస జ్యూస్..!



చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలను కలిగి ఉండే వాటిలో కీరదోస కాయ కూడా ఒకటి. దీంట్లో పొటాషియం, విటమిన్ ఎ, సి, మెగ్నీషయం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని మనం తరచూ పలు ఆహార పదార్థాలతోపాటుగా తీసుకుంటూనే ఉంటున్నాం. అయితే కీరదోసతో తయారు చేసే ఓ జ్యూస్‌ను నిత్యం తీసుకోవడం వల్ల శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది. దీంతో బరువు తగ్గవచ్చు. ఆ జ్యూస్‌ను ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1 లేదా 2 కీరదోసకాయలను, 1 నిమ్మకాయను, 10 పుదీనా ఆకులను, 1 లీటర్ నీటిని తీసుకోవాలి. కీరదోసకాయలను, పుదీనా ఆకులను, కొద్దిగా నీటిని కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. అనంతరం ఈ పేస్ట్‌ను 1 లీటర్ నీటిలో మిక్స్ చేయాలి. దానికి కొంత నిమ్మరసం కలపాలి. అంతే... కీరదోస జ్యూస్ తయారైనట్టే. దీన్ని రోజూ 2, 3 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. దీంతో త్వరగా బరువు తగ్గవచ్చు. అయితే ఈ మిశ్రమం బరువు తగ్గించేందుకే కాదు, జీర్ణక్రియను పెంపొందించడంలోనూ ఉపయోగపడుతుంది. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లు కూడా తగ్గిపోతాయి. శరీరంలోని విష పదార్థాలు తొలగింపబడతాయి.

చరిత్రలో మార్చి 7

1938 : అమెరికా దేశానికి చెందిన జీవశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత డేవిడ్ బాల్టిమోర్ జననం.

1952 : వెస్ట్ఇండీస్ కు చెందిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు వివియన్ రిచర్డ్స్ జననం.

1952 : పరమహంస యోగానంద మరణం (జ.1893).

1961 : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు గోవింద్ వల్లభ్ పంత్ మరణం (జ.1887).

1970 : ఆంగ్ల నటి మరియు రూపకర్త రాచెల్ వీజ్ జననం.

సుందరదాసు" బిరుదాంకితుడు ఎమ్మెస్ రామారావు (మార్చి 7, 1921 - ఏప్రిల్ 20, 1992) గారి పూర్తిపేరు మోపర్తి సీతారామారావు. వీరు తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు (1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తాహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించాడు). గేయ రూపంలో ఈయన రచించి గానం చేసిన 'సుందరకాండము'(రామాయణం లోని ఒక భాగం) ఎమ్మెస్ రామారావు సుందరకాండ గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఈ రెండూ వీరికి మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.

1921 : తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకుడు ఎమ్మెస్ రామారావు జననం (మ.1992). ఎమ్మెస్ రామారావు 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య మరియు మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో మరియు గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. రామారావు గారికి 1942 లో లక్ష్మీ సామ్రాజ్యంతో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె (వెంకట సరోజిని) మరియు ఇద్దరు కుమారులు (బాబూరావు, నాగేశ్వరరావు) ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. జడ్జిలలో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించారు. ఆ చిత్రంలో నాయక పాత్ర ధరించిన సి.హెచ్. నారాయణ రావుకు ఇది గాత్రదానం.

శ్రీవేంకటేశ్వర వైభవము

శ్రీ నారాయణగిరౌ ఛత్రస్థాపనోత్సవము

విభూతిద్వయ నాయకుడై కలియుగ వైకుంఠమని పేరు కాంచిన తిరుమల యందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామివారి శ్రీ పాదముద్రలతో ప్రకాశించు శిలాఫలకముతో ప్రఖ్యాతి గాంచిన నారాయణగిరి యందు ప్రతి సంవత్సరము శయనై కాదశీ (ఆషాఢశుద్ధైకాదశీ) పర్వదినమున అనగా ద్వాదశీ దినమునందు శ్రీపాదపూజాఛత్రస్థాపన ఉత్సవములు జరుగును.

శ్రీస్వామివారికి ప్రాత:కాలారాధనము మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన తరువాత అర్చక స్వాములు. ఏకాంగులు అధికారులు పరిచారకులు మొదలగు కైంకర్యపరులు రెండు భూచక్రగొడుగులను యమునోత్తరమునుండి పుష్ప సరములను సువర్ణ కూపతీర్థమును తీసుకొని మంగళవాద్యములతో మహాప్రదక్షిణముగా బయలుదేరి తీసుకొని మంగళవాద్యములతో మహాప్రదక్షిణముగా బయలుదేరి మేద రగోటువద్దకు వచ్చి వాద్యములను నిలిపి నారాయణగిరికి వెళ్ళెదరు. అచ్చట శిలాఫలకము నందుగల శ్రీవారి పాదములకు సువర్ణ కూప తీర్థముతో అభిషేకముచేసి టెంకాయలు కొట్టి ఆరగింపు చేసెదరు. పిమ్మట హారతి అయి ఆరగింపు అయిన టెంకాయలు స్థానబహుమాన పూర్వకముగా గోష్టికి వినియోగము జరుగును. పిమ్మట శ్రీవారి పాదములకు ప్రాంతమునగల చెట్లకు భూచక్రగొడుగులు కట్టబడును. వెంటనే కైంకర్యపరులు భక్తులు అందరు నారాయణగిరి దిగి బంగాళా తోటకు వచ్చి అచ్చట శ్రీస్వామివారి ప్రసాదము స్థాన బహుమానపూర్వకముగా వినియోగము చేయబడి వనభోజనము జరుగును. పిమ్మట మంగళవాద్యములతో నందరు భగవన్నామసంకీర్తనముతో మహాద్వారమునకు వచ్చెదరు. శ్రీవారి కైంకర్యములను నిర్వర్తించెదరు.

పవిత్రోత్సవము

అఖిలహేయప్రత్యనీక కల్యాణగుణాకరుడై తిరుమల శ్రీవేంకటద్రేరియందు అర్చావతారమున వేంచేసియున్న)



శ్రీవేంకటేశ్వర స్వామివారికి ప్రతి సంవత్సరము శ్రావణ శుద్ధ దశమీ శుభవాసరమున అంకురార్పణము జరిగి, ఏకాదశీ, ద్వాదశీ, త్రయోదశీ, మూడు దినములయందు పవిత్రోత్సవము జరుగును. పవిత్రోత్సవము అనగా పటుట్టఓ పూసలుగా అమర్చబడిన మూలలను ప్రతిష్టించి శ్రీస్వామివారికి వారి పరివారదేవతలకు సమర్పణము చేయు ఉత్సవము. ఆగమ శాస్త్రమిట్లు చెప్పుచున్నది. అర్చావతా రమున వేంచేసియున్న భగవంతునకు జరుగవలసిన నిత్య పూజనములును బ్రహ్మాదులైనను శాస్త్ర ప్రకారము జరుపుటకు శక్తులు కానేరదు. అల్పజ్ఞులగు మానవులకు భగవత్పూజన మతిదుస్సాధ్య మగుచున్నది. అందుచే సంవత్సరము భగవత్పూజనము చేయుటలో న్యూనాతిరిక్త దోషములు అనేకములు సంభవించగలవు. అట్లు అజ్ఞానముచే సంభవించిన శ్రీస్వామి సంవత్సరపూజనములోని దోషములు ను ఈ పవిత్రోత్సవముచే తొలగిపోవును. గాన శ్రీ స్వామి వారికి ప్రతి సంవత్సరము పవిత్రోత్సవము చేయతగియు న్నది. మరియు పురుషార్థ కాముకులగు మానవులు శ్రీస్వామివారికి ఈ పవిత్రోత్సవము చేసినను, చేయించినను, ధర్మమును, అర్థమును, కామమును మోక్షమును సర్వవిధ ములగు వాంఛి తములను బడయగలరు.

శ్రీవరాహజయన్తి ఉత్సవము

సర్వ జగన్నియమ నాధ్యక్షుడై (తిరుమల) పుణ్య భూధరమగు శ్రీ వేంకటాద్రియందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి మాననీయుడగు శ్రీ వరాహస్వామివారికి ప్రతి సంవత్సరము శ్రావణమాసమున శ్రవణనక్షత్రము శుభవాసరమున జయన్తీ ఉత్సవము జరుగును.

ఆ దినమున శ్రీస్వామివారికి రాత్రికైంకర్యములు జరిగి తీర్మానమునకు ముందుగా అర్చకస్వాములు, పాచకులు, పరిచారకులు మొదలగు కైంకర్యపరులు అందరు శ్రీ వరాహస్వామివారికి సన్నిధానమునకు వచ్చెదరు. అచ్చట శ్రీవరాహస్వామివారికి ఆరాధనము ప్రసాదతళియలు నివేదనము స్థానబహుమాన పూర్వకముగా గోష్టికి వినియోగము జరుగును. పిమ్మట కైంకర్యపరులు శ్రీవారి సన్నిధానముకు వచ్చెదరు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 7-3-2018

ఆక్రమిత భూమిని వారంలో అప్పగించాలి
ఓలం కర్మాగారానికి నోటీసులు జారీ

రోలుగుంట, న్యూస్‌లీడర్: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలతో పాటు ఆర్ఆర్ చట్టం కింద జరిమానా విధిస్తామని తహసీల్దార్ అప్పలనాయుడు అన్నారు. జానకిరాంపురంలో నెలకొల్పిన ఓలం జీడిపిక్కల కర్మాగార యాజమాన్యానికి సెక్షన్ 6 కింద నోటీసులను అందించి ఏడు రోజుల్లో ఆక్రమించిన భూమిని రెవెన్యూశాఖకు అప్పగించాలని కోరారు. లేకుంటే రెవెన్యూ సిబ్బంది ఎక్స్‌కవేటర్‌తో చదును చేయించి స్వాధీనం చేసుకుంటామన్నారు. 1905వ సంవత్సరం మద్రాసు 3వ యాక్టు 6వ సెక్షన్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నోటీస్ ఇచ్చినవారిలో ఆర్ఐ నాగేశ్వరరావు, విఆర్ఎ రామకృష్ణ ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంవద్ద అనకాపల్లి, మునగపాక, కశింకోట మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీనిలో భాగంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రైల్వేపాస్‌లు మంజూరు చేయాలని, అక్రిడేషన్‌లు సకాలంలో ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ సమస్యలన్నీ పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ట్రిబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే కొత్త అక్రిడేషన్ల జారీకి సంబంధించి లేనిపోని నిబంధనలను పెట్టకుండా పాత పద్దతిలో మంజూరు చేయాలన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు అన్ని రకాల విద్యా సంస్థల్లోనూ 50శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా ప్రభుత్వం జీవోను విడుదల చేయాలని కోరారు. అలాగే రైల్వే పాస్‌లు అందించడమే కాకుండా ఛార్జీల్లో రాయితీ కల్పించే సౌకర్యం అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల కాలపరిమితి ఈ నెలఖరుతో ముగుస్తుందని వీటిని రెన్యువల్ చేసే ప్రక్రియను పొడిగించాలన్నారు. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించే చట్టాలను అమలు చేయాలని కోరారు. వారి రక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలన్నారు. జర్నలిస్టులకు గృహ నిర్మాణంలో అదనపు సబ్సిడీ కోసం 200 కోట్లను కేటాయించాలని కోరారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి 50 కోట్ల రూపాయలను కేటాయించాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి వెంకటరావు, కార్యదర్శి మళ్ల భాస్కరరావు, ఉపాధ్యక్షులు తిమ్మాపాత్రుని రమేష్, జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మద్దాల రాంబాబు, అలాగే వివిధ యూనియన్లకు చెందిన జర్నలిస్టులు కె.భాను, మళ్ల అంజిబాబు, మద్దాల కృష్ణ, శరగడం సీతారామ్, ఆడారి దేవకి, కొండలరావు, బొడ్డేడ శివాజీ, మొల్లేటి గంగాధర్, ఎస్.మాణిక్యం, డి.రామచంద్రరావు, పావాడ సన్యాసిరావు, సురేష్, పి.సత్యనారాయణ, పి.పూర్ణ, సతీష్, మూర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, సిలపరశెట్టి ప్రసాద్, పూసర్ల రాజా, అవతారం, రామారావు, అరీఫ్, పాలమరశెట్టి రామకృష్ణ, కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో....


ఎలమంచిలో ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎలమంచిలిలో జర్నలిస్టులు మంగళవారం ఎలమంచిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు త్రి బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని, మార్చికల్లా అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని తదితర డిమాండ్లపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆడారి గంగాధర్, బెజవాడ శ్రీనివాస్, రాచకొండ పట్టాభిరామయ్య, రుద్ర చిట్టిబాబు, దాట్ల సుబ్బరాజు, ఎస్.సత్యనారాయణ, గోవింద, దుబాసి రమణ, కర్రి రాము, చిన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో జర్నలిస్టుల భారీ ర్యాలీ

ట్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కొత్త అక్రిడేషన్స్ జారీకి సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపియుడబ్ల్యూజె విశాఖ రూరల్, నర్సీపట్నం ప్రెస్‌క్లబ్, ఏపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ శ్రీకన్య సెంటర్ వరకు సాగించి అక్కడ మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం క్రింద అదనపు సబ్సిడీ కోసం ప్రభుత్వం కనీసం రూ 200 కోట్లను కేటాయించాలన్నారు. అలాగే రూ 50 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలన్న డిమాండు పెండింగ్‌లో ఉందని,వీటికి గాను బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అలాగే ఈ నెల చివరకు కొత్త అక్రిడేషన్‌లు ఇవ్వాల్సి ఉండగా, విద్యార్హత అనే నిబంధన ప్రతిపాదనను ఉపసంహరించుకొని కొత్త అక్రిడేషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు జర్నలిస్టుల పిల్లలకు అన్ని రకాల విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ ఇస్తూ జిఒ ఇవ్వాలని, కనీస వేతనాలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించే చట్టాలను అమలు చేయడం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించటం, మిగిలిన 5 జిల్లాలలో రైల్వే ఛార్జీలలో రాయితీ కల్పించే విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె.రామకృష్ణ, నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎస్.రాజు, సెక్రటరీ ఏడిబాబు, ఎలక్ట్రానికల్ మీడియా నర్సీపట్నం అధ్యక్షులు ఎల్.శివకుమార్, సిహెచ్.కిశోర్‌కుమార్ ప్రెస్‌క్లబ్ పరిధిలోని విలేకరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చోడవరంలో ధర్నా

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు స్వామి కోరారు. మంగళవారం చోడవరం ప్రెస్‌క్లబ్



చోడవరంలో ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ట్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి రూ.50కోట్లు నిధులు కేటాయించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీజేఎఫ్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి హెచ్‌డీటీ రాజాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జోజి, భాస్కరరావు, డీఎం నాయుడు, శ్రీనివాసరావు, నవ కుమార్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో...

పాత్రికేయుల సమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల పిలుపు మేరకు సీలేరు పాత్రికేయుల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. జీకే వీధి మండలంలో సీలేరు, చింతపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి కర్రి శ్రీనివాస్, టీడీపీ నాయకులు బొర్రా కృష్ణ, కె.సన్యాసిరావు, కె.వల్లి ప్రసాద్, ఎంపీటీసీ లూసీ, పాత్రికేయ సెక్రటరీ పి.వరహాలు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తీర్చాలని కలెక్టర్‌కు వినతి

రావికమతం, న్యూస్‌లీడర్: రాయిపాడు, అన్‌థంతి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సిపిఐ(ఎం) పార్టీ, గిరిజన సంఘం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కొత్తకోట పంచాయతీలోని అరున్‌థంతి కాలనీలో, 6, 7 వార్డు పరిధిలో 3వేల మంది ప్రజలు ఉన్నారని, వీరికి రోజుకు 10వేల లీటర్ల సామర్థ్యం గల నీరు ఉన్నప్పటికీ కొంత మందికి వస్తున్నాయి మరి కొన్ని కొళాయిల నీరు రావడం లేదని వెంటనే పూర్తి స్థాయి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా రాయిపాడు, పెద్దగోరు 25 మంది పిటిజి గిరిజనులు కుటుంబాలు ఉన్నాయని, వీరికి మూడు కిలో మీటర్ల దూరం గెడ్డ నీరు తెచ్చుకుంటున్నారని, దీని వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, వీరికి మంచినీటి సదుపాయం కల్పించాలని నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.గోవిందరావు, అల్లం ఎరకన్నదొర, సీదరి మహేష్, సీదరి పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత పరీక్షలు


దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా అనకాపల్లి దంత వైద్యుల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పాఠశాలల్లో విద్యార్థులకు దంత వైద్య చికిత్సలు నిర్వహించారు. జీవీఎంసీ గవరపాలెం హైస్కూలు, గర్ల్స్ హైస్కూలు, టీఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సంరక్షణకు వారికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని గవరపాలెం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేఎస్‌వీ సత్యనారాయణ, కె.జనార్ధన్, కె.దుర్గాప్రసాద్, కె.రాము, కె.రామకృష్ణ, జి.శివ రామకృష్ణ, బుద్ధ భగవాన్, దంతవైద్యులు బి.రాజేష్, కె.యశ్వంత్, పి.చైతన్య, బి.శ్యామ్‌దీప్తి, ఎం.మేఘన, పీజీజీ మల్లిక్ పాల్గొన్నారు.

వెయ్యికోట్ల రూపాయల డిపాజిట్లే లక్ష్యం

సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ సుకుమార్ వర్మ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: కేంద్ర సహకార బ్యాంకులో 800 కోట్ల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయని వాటిని వెయ్యి కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ యు. సుకుమార్ వర్మ అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలో సెంట్రల్ బ్యాంకు బ్రాంచిలో బీసీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేసేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఓసీ కార్పొరేషన్లకు సంబంధించి రుణాలను లక్ష్యాలకు మించి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 10 కోట్ల రూపాయలను వివిధ కార్పొరేషన్లను రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. 820 జేఎల్‌జీ గ్రూపులకు 4కోట్ల60లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రబీ, ఖరీఫ్‌లలో 400 కోట్ల రుణాలు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బ్యాంకు టర్నవర్ ప్రస్తుతం ఏడాదికి 1100 కోట్లు ఉందన్నారు. అలాగే బ్యాంకుకు మరో 3 కొత్త బ్రాంచిలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు 5 లక్షల విలువైన రైతు రథాలను బ్యాంకు ద్వారా 80 ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మొండి బకాయిల వసూలుపై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఏప్రిల్‌లో 28 కొత్త ఏటీఎంలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రజక, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్లకు 3 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన రుణాలపై 75శాతం రికవరీ చేశామన్నారు. బీసీ కార్పొరేషన్‌కు అనకాపల్లి, మునగపాక పరిధిలోగల పీఏసీఎస్ సభ్యులకు 10 మందికి 20 రూపాయల చెక్కులను సుకుమార్‌వర్మ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు సీఈవో డీవీఎస్ వర్మ, డైరెక్టర్లు సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల అప్పారావు, అనకాపల్లి బ్రాంచి మేనేజర్ దుర్గాప్రసాద్, పెంటకోట సోంబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న సుకుమార్‌వర్మ

పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం మాడుగుల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు జి.త్రినాధరావు సురేష్ శాంతో, పుట్టా శ్రీనివాసరావు, కరణం నారాయణరావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ లోకవరపు రామారావుకు జర్నలిస్టుల తరపున వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రిడేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజులలో రాయితీ ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు మంజూరు చేయాలని గృహ నిర్మాణాలకు సబ్సిడీపై 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వారికి చెందిన పలు సమస్యలు వివరిస్తూ ఈ సమస్యలన్నింటికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేసే విధంగా ఏర్పాటు చేయాలని తహశీల్దార్ రామారావుకు జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో రొబ్బా శ్రీనివాసరావు, కె.భవానీ శంకర్, తాకాశి శ్రీను, గొర్లి శివ, ఎస్.అప్పలరాజు, జాన్, మస్తాన్, జి.వెంకటరావు, ఏలూరు సురేష్, టి.జనార్ధనరావు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల (కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) సమస్యలు పరిష్కరించి విరమింపజేయాలని సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, పెంటకోట జగన్నాథం, బుద్ద శ్రీను, గంటా శ్రీరామ్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల సీపీఎం కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో దళారీ వ్యవస్థను రద్దు చేసి ఎన్నికల వాగ్దానం ప్రకారం రాష్ట్రంలో గల 26వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి అటు ప్రభుత్వానికి, ఇటు కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. ప్రాణాలకు తెగించి సేవలందిస్తూ విధి నిర్వహణలో గల విద్యుత్ కార్మికుల పట్ల చంద్రబాబునాయుడు ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా ప్రవర్తిస్తుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో అమరావతికి వెళ్తున్న కార్మికులను, ఉద్యోగులను అరెస్టు చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న బాలకృష్ణ

మైక్రో విధానం ద్వారా చెత్త సేకరణ

- సిద్ధమైన ఎలమంచిలి మున్సిపాలిటీ
- ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభం
- ఇంటింటికి ఆర్ఎఫ్ఐడి నంబర్ కేటాయింపు
- చెత్తసేకరణకు 31 మైక్రో డివిజన్లగా విభజన


మాట్లాడుతున్న కమిషనర్ సత్యనారాయణ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పట్టణాలను సుందరంగా తయారు చేసేందుకు చెత్తసేకరణ విధానాన్ని నూతన విధానంలో తలపెట్టింది. దీన్ని రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎలమంచిలి మున్సిపాలిటీలో ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభించేందుకు మున్సిపాలిటీలో మైక్రో ఆర్ఎఫ్ఐడి నంబర్‌లు ప్రతీ ఇంటికి కేటాయిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ అన్నారు. ఇంటింటికి మైక్రో నంబర్ ఏర్పాటు చేయడం ద్వారా ఆ ఇంటికి పారిశుద్ధ్య కార్మికుడు వెళ్లాడా లేదా అనేది మున్సిపల్ కార్యాలయంలో ఉండి పరిశీలించవచ్చన్నారు. ఇది కార్మికుని మెడలో ఉన్న కార్డు ఆ ఇంటి వద్ద ఉన్న మైక్రో నంబర్‌కి చూపించాలన్నారు. తమ ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి వేయింగ్ మిషన్‌లో వేయడం జరుగుతుందని దీని ద్వారా ఏ రోజు ఎన్ని టన్నులు చెత్త సేకరణ అనేది సులువుగా తెలుస్తుందన్నారు. మార్చి ఐదు నుంచి 31లోగా ప్రతీ ఇంటికి మైక్రో ఆర్ఎఫ్ఐడిలు అతికించడం జరుగుతుందని ఏప్రిల్ ఒకటి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోనే మున్సిపాలిటీని ఒక ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని సత్యనారాయణ అన్నారు.


చెత్తను సేకరిస్తున్న దృశ్యం

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు


మాట్లాడుతున్న డీఈవో లింగేశ్వరరెడ్డి

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: ఈ నెల 15 నుంచి 29 వరకు జరగనున్న ఎలమంచిలి డివిజన్ పరిధిలో గల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయని డీఈవో ఎ.లింగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏఎంఏఎల్ హైస్కూలు మీటింగు హాలులో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామన్నారు. ఎలమంచిలి డివిజన్‌లో 240 సెంటర్లకు గాను 55వేల 493మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనున్నారని, వసతులు, మౌలిక సదుపాయాలే కాకుండా మెడికల్ వంటి సౌకర్యాలను కల్పిస్తున్నామని, 482మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు స్క్వాడ్ టీమ్‌లు తనిఖీలు చేస్తాయన్నారు. దీనిలో ప్రధానంగా సమస్యాత్మకమైన ఏడు సెంటర్లను గుర్తించామన్నారు. వాటికి సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో అరకు మూడు, పాడేరు రెండు, చింతపల్లి ఒకటి, అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం సెంటర్ ఒకటిగా గుర్తించి ఎప్పకప్పుడు పర్యవేక్షణలో ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో వచ్చిన ఫలితాలు కంటే ఇప్పుడు అత్యధిక ఫలితాలను సాధించే విధంగా విద్యార్థులకు సంబంధిత స్టడీ మెటీరియల్, ఎప్పటికప్పుడు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఏడాది విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పరీక్షలకు విద్యార్థులు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15గంటల వరకు తప్పక హాజరుకావాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందే ఉండాలన్నారు. తప్పనిసరి పరిస్థితిలో అరగంట మినహాయింపు ఇస్తామన్నారు. ఏవిధమైన మాల్‌ప్రాక్టిస్‌కి పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె.దానయ్య, సూపరింటెండెంట్ వై.వినయ్‌కుమార్, డిప్యూటీ డీఈవో సునీత, ఎలమంచిలి జోన్ పరిధిలో గల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకను తొలగించరూ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల గ్రామ పరిధిలోని గుండాల వీధి నుంచి తుమ్మపాల గ్రామం వరకు మెయిన్‌రోడ్డుకు ఇరువైపుల, డివైడర్లకు ఇరువైపుల అడుగున్నర వరకు పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని యువభారత్ వ్యవస్థాపకులు సూదికొండ మాణిక్యాలరావు కోరారు. రోడ్డుపై ఇసుక పేరుకుపోవడం వలన జారిపడి పలువురు తీవ్రగాయాలపాలవుతున్నారని, వాహనచోదకులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున రోడ్డు పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఆయన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు డొక్కరి హరీష్, వియ్యపు రాజు, ప్రజా సంఘనేత, జి.సూరిబాబు పాల్గొన్నారు.

క్రాంతి నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మల్కాపురం, న్యూస్ లీడర్: మల్కాపురం జీవీఎం సి 49 వార్డు క్రాంతి నగర్ లో 49 వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ ఆధ్వర్యంలో అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు 20 లక్షల రూపాయలతో ఇక్కడి గ్రౌండ్‌ను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోజి, లారా, తోట గణేష్, రత్నమ్మ, మంగ, శ్రీను, శివ పాల్గొన్నారు.

ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి తీర్థం


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడియ్యానాయుడు, బొడ్డేడ ఆదినారాయణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటి శ్రీనివాస శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా భారీ పూలదండలతోను, కరెన్సీ నోట్ల కట్టలతోను అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మాడుగులకు చెందిన శ్రీనాధు వెంకటరావు, కుటుంబ సభ్యులు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. గాజువాకకు చెందిన శ్రీహరి సేవా సత్సంగ్ సభ్యులు ఆలయంలో అమ్మవారికి పలు సేవాలు అందించారు. ఆలయంలో తొక్కిసలాట జరగకుండా ప్రత్యేకంగా క్యూలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు బొడ్డేడ గంగాధరరావు, పాల సంఘం కార్యదర్శి గండి జోగినాయుడుతో పాటు కమిటీ సభ్యులు పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, గెంజి అప్పారావు, లోపెంట రామకృష్ణ, సీహెచ్ జయలక్ష్మి, దాసరి వీర్రాజు, రాకేటి సూకరాజు, వేపాడ సూరిబాబుతో పాటు మరికొంత మంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీలాకు అనకాపల్లిలో పోటీచేసే ఆలోచన లేదా?

ఎంపీపీ వెంకట సావిత్రి

తుమ్మపాల, న్యూస్‌లీడర్: వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లను అర్హులైన వారికి కాకుండా స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తన కార్యాలయానికి దరఖాస్తులను రప్పించుకొని లబ్ధిదారులను ఎంపిక చేయడం అన్యాయమని ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి అన్నారు. మంగళవారం ఉదయం తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పీలాకు అనకాపల్లి అసెంబ్లీ నుంచి పోటీచేసే ఆలోచన లేకపోవడంవల్లే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. కొత్తగా అనకాపల్లి మండలానికి 2వేల పింఛన్లు మంజూరయితే ఇందులో 1600 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన 400లో గతంలో 175 మందికి మంజూరు చేయగా మిగిలిన 225ను ఎమ్మెల్యే సిఫార్సు చేసేవరకు ఇవ్వడానికి వీలులేదని అధికారులకు ఆదేశాలచ్చారన్నారు. ఇటువంటి ఒంటెద్దు పోకడలు మానుకోకపోతే చూస్తూ ఊరుకొనేదిలేదని సావిత్రి అన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి


ఘనంగా శ్రీపోలిపల్లి అమ్మవారి మహోత్సవం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని రేబాక గ్రామంలో శ్రీపోలిపల్లి అమ్మవారి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజాము నుంచే పసుపు, కుంకుమ, దూపదీప నైవేద్యాలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు అగ్నిగుండాలు తొక్కారు. శ్రీపోలిపల్లి అమ్మవారి మహోత్సవాలు సందర్భంగా శ్రీపోలిపల్లి అమ్మవారి యువజన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నాలుగవ తేదీన అన్నసమారాధన, రేబాక గ్రామస్తుల సహకారం తో సోమవారం రాత్రి చింతమణి నాటకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి పండగ మంగళవారం సత్తిబాబు యువసేనవారి ఆధ్వర్యంలో డాన్స్‌బేబీ డ్యాన్స్, భారీ బాణ సంచాలు, సినీ రికార్డింగ్ డ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని రేబాక సర్పంచ్ మంత్రి జ్యోతి, మంత్రి సత్యనారాయణ, ఎంపీటీసీ మామిడి లక్ష్మి, మామిడి చిన్నారావు తెలిపారు. అమ్మవారి ఆలయాన్ని పప్పు దినుసులతో ఆకర్షణగా అలంకరించారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కనమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారికి అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ ఘనంగా నిర్వహించారు. ప్రతి మంగళ వారం నిర్వహించే ఈ ప్రత్యేక పూజలో పాల్గొన దలచిన భక్తులు ముందుగా రూ.1,116లు చెల్లించాలి. పూజకు కావలసిన పూజా సామాగ్రి దేవస్థానం వారే అందజేస్తారు. మరిన్ని వివరాలకు 0891-2711725,2566514 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

ప్రత్యేక హోదా కోసం పైడితల్లమ్మకు ప్రత్యేక పూజలు



విజయనగరం,న్యూస్‌లీడర్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూటకోమాట చెబు తున్నారని విజ యనగరం మండల పార్టీ అధ్యక్షులు నడిపే న శ్రీనివాసరావు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీ య అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్ర స్వామి సూచనల మేరకు ఢిల్లీలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు, నాయకులు ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ప్రత్యేక హోదాకోసం జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నియోజకవర్గంలో అధ్వ ర్యంలో పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. 1001 కొబ్బరి కా యలు కొట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బొద్దన అప్పారావు, పార్టీ జిల్లా యువ జన ప్రధాన కార్యదర్శి బోడసింగి ఈశ్వరరావు, పట్టణ యువ జన అధ్యక్షులు చాణిక్యులు కౌన్సిలర్ కేదారుశెట్టి సీతారా మమూర్తి, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి జి.వి.రంగ, తాటరాజు కృష్ణ, కనకల కృష్ణ, సుంకరబాబు, పట్నాన పైడిరాజు, గదం మురళి, బొద్దూరు లక్ష్మణరావు, ఫణి రాజశేఖర్, గంధ్రేటి సన్యాసిరావు, భాస్కరరెడ్డి, తాడ్డిసురేష్, చిన్నిరవితేజ పాల్గొన్నారు.

రెండవ విడత పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మార్చి 11వ తేది ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జాతీయ ఇమ్యూనైజెషన్ డే పల్స్ పోలియో కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల చిన్నారులకు తప్పని సరిగా రెండవ విడత పల్స్ పోలియో చుక్కలను వేసే విదంగా చూడాలన్నారు. అన్ని గ్రామాలలోను విలేజ్ అసిస్టెంట్ లు టామ్ టామ్ ల ద్వారా ప్రచారం చేయాల్సిందిగా, ఎంపీడీఓలు సంబంధిత వైద్యాధికారులతో కలిసి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని పెట్టే విధంగా చూడాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ అధికారులు సీడీపీఓలు, సూపర్ వైజర్లు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, 11వ తేది తో పాటుగా 12,13,14 తేదీలలో ఇంటింటికి సర్వే చేసి ప్రతి చిన్నారికి చుక్కలు వేసే విధంగా చూడాలన్నారు. ఎస్.హెచ్ జి గ్రూపులకు పీడీ డీఆర్‌డీఏ, యూసీడీ పీడీలతో ప్రత్యేక సమావేశాన్ని పెట్టాలన్నారు. అన్ని పాఠశాలల్లో డీఈఓ, ఎంఈఓలు డిస్ ప్లే బోర్డులను పెట్టాలన్నారు. అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సంతలలో పల్స్ పోలియో టీమ్‌లను పెట్టాలన్నారు. ఈ నెల 8వ తేది నుంచి 14వ తేది వరకు విద్యుత్తుకు అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టా ల్సిందిగా ఏపీ ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.సిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రమేష్, జెడ్పీసీఈఓ జయప్రకాష్ నారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి, డీపీఓ కృష్ణకుమారి,ఐసీడీఎస్ పీడీ చిన్మయ్యదేవి, జీవీఎంసీ, డీఆర్‌డీఏ తదితర అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో పోర్టు భద్రత



ప్రమాణం చేస్తున్న పోర్టు సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ పోర్టులో అంతర్జాతీయ ప్రమాణాలతో భద్రతను ఏర్పాటు చేస్తామని పోర్టు డిప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాధ్ తెలిపారు. జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వరకు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. వారోత్సవాలు సందర్భంగా పోర్టులో భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ మేనేజర్ జయదేవ్ వందనం, డీటీఎం. రత్న శేఖరరావు, భద్రతా అధికారి ఎ.వెంకటరమణ, సునీత , పోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

200 ఎకరాల్లో జీడి, మామిడి తోటల దగ్ధం

కొత్తవలస, న్యూస్‌లీడర్ : రైతులు 60 ఏళ్ల పాటు సాగు చేసి పండించిన పంట కాలిబూడిదైంది. కళ్లెదుటే మామిడి పిందెలు, జీడి పిక్కలతో కాలి పోతుంటే ఏం చేయాలో తోచక రైతులు కన్నీరు మున్నీరయ్యారు. కొత్తవలస మండలంలోని కంటకాపల్లి, కాటకపల్లి రైతులకు చెందిన గుమ్మిడికొండ పరిసర ప్రాంతాల్లోగల జీడి, మామిడి తోటలతోపాటు, కంటకాపల్లి వద్ద గల శారద మెటల్స్ అల్లాయిస్ కర్మాగారానికి చెందిన సుమారు 60ఎకరాలు జీడి, మామిడి తోటలు కాలిపోయాయి. దీంతో సుమారు 200ఎకరాల తోటలు దగ్ధమయ్యాయి.

విశాఖలో ఆస్ట్రేలియా రొటేరియన్ల పర్యటన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆస్ట్రేలియా ఫెర్త్ నుండి విశాఖకు వచ్చిన రొటేరియన్లు ఈ నెల 14 వరకు విశాఖలో పర్యటిస్తారని రోటరీ పాస్ట్ గవర్నర్ డి. వరదారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ అంశాలపై పర్యటిం చనున్న రొటేరియన్లు ఈ నెల 11న జరగనున్న పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా పోలియోరహిత ప్రపంచంగా ఉండాలన్నదే ఆశయమన్నారు. గత ఐదేళ్లుగా భారతదేశం పోలియో రహిత దేశంగా ఉందని వరదారెడ్డి పేర్కొన్నారు.

మన్యం రైతులకు టార్పాలిన్లు పంపిణీ



సీతంపేట న్యూస్‌లీడర్ .మన్యం రైతుకు వ్యవసాయ ఉపయోగపడే టార్పాలిన్లు ఐటిడిఎ పివో ఎస్.శంకర్ పంపిణీ చేశారు .ఐటీడీఏ 90 శాతం సబ్సిడీతో ఇస్తున్న టార్పాలిన్లు ను మన్యం రైతులు సద్వినియోగం చేసుకో వాలని పీఓ కోరారు .మండలంలో 6వేల టార్పాలిన్లుఅందజేయ నున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఎఓ భవానీ శంకర్ ,అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రసాదరావు పాల్గొన్నారు .

పోరాటంతోనే సమస్యలు పరిష్కారం



సీతంపేట న్యూస్‌లీడర్ పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి సన పల నర్సింహులు తెలిపారు .సోమవారం సిపిఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు .మన్యం ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవ డం లేదనిఆవేదన వ్యక్తం చేశారు .ప్రత్యేక హోదా ఇస్తానని మోసం చేయడం ,బిజెపికి మంచి పద్ధతి కాదని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కోరంగి ముఖలింగం ,సీపీఐ నాయకులు గేదల చిరంజీవి ,పాల్గొన్నారు.

7న తాడ్డి ఎలైట్ అవార్డుల ప్రదానం

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : 2018 సంవత్సరానికి వివిధ రంగాల్లో ప్రముఖుల తాడ్డి ఎలైట్ అవార్డులను ఆ అవార్డు వ్యవస్థాపకుడు, నంది అవార్డుగ్రహీత 10 టివి అసిస్టెంట్ఎడిటర్ సతీష్ కుమార్ ప్రకటించారు. గత ఏడాది మాదిరిగానే తన తల్లిదండ్రులపేరు మీద ఈ ఏడాది ఆరుగురు ప్రముఖులకు అవార్డులను ప్రకటించారు. ఈ ఏడాది సాహిత్యంలో గంటేడ గౌరినాయుడు, బెలగాం భీమేశ్వరరావు, సేవా రంగంలో జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు, నాటక రంగంలో డొంకాడ సత్యనారాయణరావు, విద్యారంగంలో మంచపల్లి శ్రీరాములు, యూత్ విభాగం లోవంజరపు శేషును ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి ఈనెల 7న స్థానిక హిందీ కళాశాలలో ఉదయం 10గంటలకు అవార్డులను ప్రదానం చేయడంతో పాటు సన్మానిస్తామని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

మెరుగైన సేలందించేందుకు ఏపీఈపీడీసీఎల్ కృషి

సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర



వెబ్‌సైట్ ప్రారంభిస్తున్న హెచ్.వై.దొర

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగరులకు మెరుగైన సేలందించేందుకు సంస్థ వెబ్‌సైట్‌ను ఆధునీకరించినట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భవనంలో సంస్థ వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్‌సైట్‌ను ఆధునీకరించటంతో పాటు హెచ్‌టి వినియోగదారులకు ఎంతో సహాయకారిగా ఉండే విధంగా స్మార్ట్ బిల్లును అందించనున్నామని, అదేవిధంగా సంస్థ సేవలు వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు "ఈపీడి జిటల్" మొబైల్ అనుకూలతకు మరింత సహకరిస్తుందని తెలిపారు. వెబ్‌సైట్‌ను అధునీకరణకు తోడ్పడిన సంస్థ సిబ్బందికి, సలహాదారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. సంస్థ వెబ్ సైట్ (www.apeastern-power.com)లో ప్రస్తుతం ఉన్న సేవలతో పాటు హెచ్‌టీ, ఎల్‌టీ వినియోగదారులకు, సంస్థ ఉద్యోగులకు ప్రత్యేక పోర్టల్స్‌ను ఏర్పాటు చేసారు. వెబ్ సైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బొద్దు శేషుకుమార్, డిజిఎ మ్.సిసి జి.యస్ .యస్.యస్ .వాసు, టి.వి.యస్. చంద్రశేఖర్, ఆపరేషన్స్ సిజిఎమ్ పివివి సత్యనారాయణ, జనరల్ మేనేజర్లు జి. శరత్‌కుమార్, సి.శ్రీనివాసమూర్తి, ఎమ్. సత్యన్నారాయణ మూర్తి, జి.శ్రీనివాసరెడ్డి, ఐటి విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగారుల దినోత్సవాన్ని ప్రజల మధ్యలో నిర్వహించాలి

పౌరవేదిక అధ్యక్షుడు జిల్లా భీశెట్టి బాబ్జీ



కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు టి.ఎస్.ఎన్.మూర్తి, ప్రధాన కార్యదర్శి జె సీతారాం ఉపాధ్యక్షులు ముప్పాల నరసింగరావు, ఎన్.వి.రమణమూర్తి, గంటా సురేష్‌కుమార్, డి. సురేష్, టి. ధనుంజయాచార్యులు పాల్గొన్నారు.

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఈ నెల 15న నిర్వహించనున్న ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జిల్లాలోని రెండు డివిజన్లలో ప్రజలమధ్య నిర్వహించాలంటూ పౌరవేదిక అధ్యక్షుడు జిల్లా భీశెట్టి బాబ్జీ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ వినియోగదారుల దినోత్సవాన్ని తూతూ మంత్రంగా నిర్వహించడం తగదని, వినియోగదారుల ఉద్యమం అభివృద్ధికి జిల్లాలోని వివిధ సంఘాల ప్రతినిధులు జిల్లా సంఘం ఏర్పాటు చేశారని ఉద్యమం అభివృద్ధికి అధికారులు, జిల్లా ప్రతినిధులు కలసి పనిచేయవలసిన అవసరముందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిలో జరిగే ఆహార సలహా కమిటీల్లో సంఘ ప్రతినిధులకు ప్రాతినధ్యం కల్పించాలని కోరారు. జిల్లాలో విపరీతమైన వినియోగదారుల దోపిడీ కొనసాగుతుందని వారి చైతన్యం కోసం జిల్లా అధికారులు, వినియోగదారుల సంఘాలు సంయుక్తంగా చైతన్య సదస్సులు ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రం ద్వారా కోరారు. ఈ

ఆలయాలకు మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి

శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ : జిల్లాలోగల ప్రముఖ సూర్యనారాయణ స్వామి ఆలయానికి, శ్రీముఖలింగేశ్వర ఆలయానికి, శ్రీకూర్మనాథ ఆలయానికి మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి అన్నారు. ఆలయాల మాస్టర్ ప్లాన్ అమలుపై సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ ఆలయాల ముఖ చిత్రం మారాలని ఆయన పేర్కొన్నారు. అరసవల్లి ఆలయానికి భక్తుల సంఖ్య బాగా పెరుగుతుందని ఇటువంటి తరుణంలో గతంలో పేర్కొన్న విధంగా కార్యాచరణ ప్రారంభించాలని చెప్పారు. ఆలయానికి ఎదురుగా ఉన్న 11 కుటుంబాలను మార్చుటకు కొత్తగా లే అవుట్ తయారు చేసామని రెవిన్యూ డివిజనల్ అధికారి బలివాడ దయానిధి తెలిపారు. శ్రీకూర్మం దేవస్థానం పురాతనమైనదని, దేశంలో ఏకైక కూర్మనాథ ఆలయమని ఇటువంటి ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పురాతన ఆర్కిటెక్చర్ కాపాడుకుంటూ అభివృద్ధి పనులు జరగాలని అన్నారు. కోనేరు సైతం ఇంకా అభివృద్ధి చేయాలని సూచించారు. శ్రీముఖలింగం ఆలయానికి చుట్టూ మడ వీధులు తయారు అయ్యే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని పేర్కొన్నారు. శ్రీముఖలింగం గ్రామం వరకు రహదారి విస్తరణ చేపట్టాలని తద్వారా ఆలయానికి వెళ్ళుటకు రాకపోకల ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆలయాల అభివృద్ధి మాస్టర్ ప్లాన్ తయారికి దేవదాయ శాఖతో సంప్రదింపులు జరిపి తగిన ఆర్కిటెక్ట్ ను గుర్తించాలని దేవదాయ శాఖ సహాయ కమీషనర్ వి.శ్యామల దేవిని ఆదేశించారు.

ఔట్ సోర్సింగ్ పోస్టులు అర్హులకే ఇవ్వాలి



బొబ్బిలి : బడుగు బలహీన, మధ్యతరగతి వర్గాల నోట్లో మట్టికొట్టి అర్హులకు అన్యాయం చేసి లక్షలాది రూపాయలకు అవుట్ సోర్సింగ్ పోస్టులు అమ్ముకోవడం నీచమైన చర్య అని దీనిపై ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రజలకు జవాబు చెప్పాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్.నాగభూషన్ ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న అన్నారు. పట్టణంలోని స్థానిక గొల్లవీధి జంక్షన్‌లో బస్సులను ఆపి రాస్తారోకో చేశారు. జిల్లాలో 96 ఔట్ సోర్సింగ్ పోస్టులని ఎమ్మెల్యే అమ్ముకోవడం సిగ్గుచేయటు అన్నారు. అర్హులకు కాదని దబ్బులిచ్చేవారికే ఆయా పోస్టులను నియమించడం అన్యాయం అన్నారు. రోస్టర్ ప్రకారం అర్హులకు ఇవ్వాలని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలైనటువంటి విద్యుత్‌శాఖలో హెల్పర్‌లో అంగన్‌వాడీలు, ఆయాలు, కార్యకర్తలు ఔట్ సోర్సింగ్ పోస్టులనున, కార్పొరేషన్ రుణాలు ఇలా ప్రతీ ఒక్కశాఖలో కూడా అవినీతి జ రుగుతుంది కావున ఎమ్మెల్యేపై తక్షణమే విచారణ జరిపి అమ్ముకున్న 96 పోస్టులను రద్దు చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈసందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎం.శంకర్, ఎస్.అప్పలనాయుడు, సిహెచ్ వెంకట్, సిహెచ్ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి వాడకంతోనే ఆరోగ్యం

మండల ప్రత్యేకాధికారిణి సుందరి

బొండపల్లి న్యూస్‌లీడర్ : మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు వాటిని వాడకం ద్వారా అందరికి ఆరోగ్యం లభిస్తుందని మండల ప్రత్యేకాధికారి కెబిటి సుందరి అన్నారు. మండలంలోని గొట్లాం గ్రామంలో ఆమె ఎంపిడిఓ ఎం.ప్రకాశరావుతో కలిసి పర్యటించారు. ఉదయం కాలిబాటన వెళ్లి మహిళలతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా కెబిటి సుందరి మాట్లాడుతూ ఆరోగ్యం ద్వారానే ప్రతి కుటుంబం ఆర్థికంగా చేయూత అందుతుందన్నారు. బహిరంగ మూత్ర విసర్జన వలన అనారోగ్యాలు వేగంగా వస్తాయని అందువలన మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ప్రత్యేకాధికారి కెబిటి సుందరి అన్నారు. ఎంపిడిఓ ఎం.ప్రకాశరావు మాట్లాడుతూ అందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రత ద్వారా సాధ్యపడుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రత ప్రధానంగా మరుగుదొడ్ల వాడకం ద్వారానే సాధించవచ్చునన్నారు. మహిళలు ముందుచూపుతో ఆలోచించి మరుగుదొడ్లను వినియోగించాలని ప్రకాశరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రవిబాబు, ఇసి శాంతారావు, మండల టిడిపి అధ్యక్షులు కోరాడ కృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లపూడి అప్పలనాయుడు, గ్రామ కార్యదర్శి సిహెచ్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

8న ఉచిత వైద్యశిబిరం



ఆహ్వాన ప్రతులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విజయనగరం,న్యూస్‌లీడర్ : ఈ నెల 8వ తేదీ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని విశాఖకు చెందిన రోషిణి ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో విజయనగరంలోని మూడు లాంతర్ల సమీపంలో గల మణిపాల్ ఆసుపత్రిలో మహిళలకు ఫెర్టిలిటీకి సంబంధించి ఉచిత వైద్య సేవా శిబిరం నిర్వహిస్తున్నామని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.రామామణి అన్నారు. మణిపాల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైదయ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో తొలుత ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ బి.నరసింహవర్మ వైద్యశిబిరం నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పిఆర్ఓ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

8న మహిళా జర్నలిస్టులకు సత్కారం



సమావేశంలో మాట్లాడుతున్న గంట్ల శ్రీనుబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న మహిళా జర్నలి స్టులకు ఘనంగా సత్కరించనున్నట్టు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దురారావు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి పురుషులకు దీటుగా మహిళా జర్నలిస్టులు ప్రశంసనీయమైన, కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గత ఏడాది 40మంది జర్నలిస్టులను సత్కరించామని ఈ ఏడాది కూడా అదేవిధంగా సత్కరించనున్నామని వారు తెలిపారు. మహిళా జర్నలిస్టులు తమ పేర్లను దాబాగార్డెన్స్, వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9951164999నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ ఉపాధ్యక్షుడు నాగరాజ్‌పట్నాయక్, టి.నానాజీ, కోశాధికారి పి.ఎస్.మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పిచ్చుకల పరిరక్షిద్దాం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ పిచ్చుకల పరిరక్షిద్దాం మన నగరాన్ని మనమే స్వచ్ఛమైన వాతావరణంతో తీర్చిదిద్దుదామని డాక్టర్ సూరపనేని విజయకుమార్ అధ్యక్షతన పర్యావరణ మార్గదర్శి వైశాఖి విశాఖ నగరంలో విశాఖ నగరంలో నాలుగు విద్యా సంస్థల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విద్యా సంస్థలూ, ఇతర సంఘాలూ ఎవరైనా పిచ్చుకల పెంపకం గురించిన అవగాహన కల్పించా లంటే తమ వాలంటీర్లకు సంప్రదించమని ఆయన కోరారు. ప్రధానంగా 9866815597, 7382420996, 7207835806, 9492238663 ఈ నాలుగు మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. నక్కవానిపాలెం జివిఎమ్‌సి ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు పూర్ణచంద్రయ్య, ఆంధ్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ సి. మంజులత శివాజీపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయని బి.దుర్గాభవాని, పర్యావ రణ మార్గ దర్శి వైశాఖి కార్యదర్శి జె.రాజేశ్వరి, ఇతర వాలంటీర్లు పి.వి.శిరీష, జి.సుష్మ, జె.రవితేజా పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణతో మెరుగైన ప్రగతి



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న చల్లా కృష్ణవీర్ అభిషేక్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నిరంతర నైపుణ్య శిక్షణతో మెరుగైన ప్రగతిని విద్యార్థులు కనబర చడం సాధ్యపడుతుందని లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ కార్యదర్శి చల్లా కృష్ణవీర్ అభిషేక్ అన్నారు. ఆర్ రిఫ్రాక్టరీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యంత్రాల నిర్వ హణ, మెటీరియల్స్ వినియోగం, పరిశ్రమల్లో పనిచేసే సామర్థ్యం పొందే విధంగా అందించే నైపుణ్య శిక్షణ ఉపాధి పొందడంలో ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. సంస్థ డైరెక్టర్ రాయప్రోలు సూరజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన శిక్షణను అందించడం జరుగుతోందన్నారు.

ఎస్డీఐలో ట్రైనర్ ట్రైనింగ్ ప్రారంభం



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, అభ్యర్థులు

ఆరిలోవ, న్యూస్‌లీడర్ ఆరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో భారతదేశం లోనే మొట్టమొదటి సారిగా హైడ్రో కార్బన్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ వారిచే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్' కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. హిందుస్తాన్ పెట్రోలి యం కార్పోరేషన్ కు చెందిన డెప్యూటీ జనరల్ మేనేజర్లు కె.నగేష్, వి.వి.మురళీకృష్ణ నల్లిశ్రీనివాసరావు ముఖ్య అతిధు లుగా పాల్గొన్నారు. పెట్రోలియం సెక్టారులో ఎల్పీజీ, రిటైల్ విభాగాలలో కనీసం 10లక్షల మందికి వచ్చే 3సంవత్స రాలలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చేందు కు 11 విభిన్న కోర్సుల ను రూపొందించినట్లు నగేష్ తెలిపారు. ఏ రంగం లోనైనా నైపుణ్యత వుంటేనే నేటి పరిస్థితులలో మనుగడ సాధ్యమని, శిక్షకులకు శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నం కేంద్రాన్ని ఎంచుకోవడం గర్వ కారణమని మురళీకృష్ణ అన్నారు. దేశం నలుచెరగుల నుండి వచ్చిన ఔత్సాహిక అభ్యర్థులను నల్లి శ్రీనివాసరావు అభినందించారు.

పెళ్లి ఖర్చుకు అమ్మాయిల దూకుడు

మాట్రిమోనీ డాట్ కామ్ సర్వేలో వెల్లడి



హైదరాబాద్: పెళ్లంటే ఆకాశమంతా పందిరి.. భూదేవంత పీట వేసి కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని యువతీయువకులు కలలు కంటారు. ఎవరి తాహతుకు తగ్గట్లు వారు ఖర్చు పెడతారు. పెళ్లి, ఖర్చుల విషయంలో యువతులు, యువకులు ప్రణాళికలపై పెళ్లి సంబంధాలు కుదిర్చే ప్రముఖ వెబ్‌సైట్ 'మాట్రిమోనీ డాట్ కామ్'తాజాగా సర్వే నిర్వహించింది. పెళ్లి ఖర్చు విషయంలో యువకులతో పోల్చితే యువతులే ఓ మెట్టు ఎత్తులో ఉన్నట్లు ఇందులో తేలింది.

కాస్త ఎక్కువ ఖర్చు చేసేందుకే వారు మొగ్గుచూపుతున్నారు. ఈ సర్వేలో మొత్తం 9,246 మంది తమ అభిప్రాయాలను తెలిపారు. వారిలో 20.6 శాతం యువతులు పెళ్లికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలు ఖర్చు చేయాలని భావిస్తుండగా.. అంత ఖర్చుకు 11.2 శాతం యువకులే సంసిద్ధత వ్యక్తం చేశారు. రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు 6.1 శాతం యువతులు సై అనగా.. ఇందుకు 3.01 శాతం యువకులే ఓకే చెప్పారు. రూ.50 లక్షలకు మించి ఖర్చు చేయాలని 2.06 శాతం యువతులు, 1.59 శాతం యువకులు ప్రణాళికల్లో ఉన్నారు.

ఉత్తరాదిలో ఖర్చులు ఎక్కువ..

దక్షిణాదితో పోలిస్తే ఉత్తర భారతీయుల పెళ్లి ఖర్చులు ఎక్కువే. పెళ్లికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్య ఖర్చు చేసేందుకు 18.6 శాతం ఉత్తరాదివారు సై అంటుండగా.. దక్షిణాదివారు 12 శాతం ఉన్నారు. అంత మొత్తం వెచ్చించేందుకు పశ్చిమ భారతీయులు 11.1% , తూర్పు భారతీయులు 10.9% సంసిద్ధత వ్యక్తం చేశారు. ఏటా దేశంలో కోటి నుంచి 1.2 కోట్ల పెళ్లిళ్లు జరుగుతున్నాయని కేపీఎంజీ కన్సల్టెన్సీ 2014లో రూపొందించిన ఓ నివేదికలో పేర్కొంది.



పెళ్లి ఆభరణాలకు..

పెళ్లి ఆభరణాలపై రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలు ఖర్చు చేయాలనే ప్రణాళికలతో ఉన్నామని 22.14 శాతం యువతులు, 19.52% యువకులు తెలిపారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు చేయాలని 13% యువతులు, 8.1 % యువకులు ఆలోచిస్తున్నారు. రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేస్తామని 13.89% యువతులు, 6% యువకులు పేర్కొన్నారు. ఆభరణాలపై రూ.3 లక్షలకు పైగా ఖర్చు చేసేందుకు 50.98% యువతులు, 66.24% యువకులు ఇష్టంగా ఉన్నారు.


వివాహ విందుకు..

వివాహ విందు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేయాలని 31.84 శాతం యువతులు, 27.62 శాతం యువకులు భావిస్తున్నారు. రూ.5 లక్షలకు మించి ఖర్చు చేయాలని 7.87 శాతం యువతులు, 6.9 శాతం యువకులు ఆలోచిస్తున్నారు. వివాహ విందు భోజనం విషయంలోనూ ఉత్తరాది వారే ముందున్నారు. విందుకు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చు చేయాలని 35.32 శాతం ఉత్తర, 29.36 శాతం తూర్పు, 26.49 శాతం దక్షిణ, 25.78 శాతం పశ్చిమ భారతీయులు భావిస్తున్నారు. పెళ్లి తర్వాత గోవా, కేరళ, సిమ్లా, మనాలీలకు హనీమూన్ కోసం వెళ్లాలని యువతీ యువకులు ఆశిస్తున్నారు. విదేశాల్లో హనీమూన్ కోసం స్విట్జర్లాండ్, మాల్దీవులు, సింగపూర్ వెళ్లాలని కోరుకుంటున్నారు.

విభజన హామీలపై కేంద్రం స్పష్టత ఇవ్వాల్సిందే

ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి: కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హామీల అమలుపై స్పష్టత రావాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎంపీలకు స్పష్టం చేశారు. పార్టీ ఎంపీలు, తెలుగుదేశం సమన్వయకమిటీ సభ్యులతో మంగళవారం ఉదయం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం నుంచి అన్ని అంశాల్లో స్పష్టత వచ్చేంత వరకు పోరాటం ఆపొద్దని ఎంపీలకు స్పష్టం చేశారు. జైట్లీతో గత రాత్రి సమావేశ వివరాలను ఎంపీ తోట నరసింహ ముఖ్యమంత్రికి వివరించారు. సమావేశానికి అమిత్‌షా హాజరుకాకపోవడంతో రెండు అంశాలపై మాత్రమే చర్చ జరిగిందని.. మిగిలినవి వాయిదా వేశారని ఎంపీలు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.




విభజన హామీలు అన్ని సాధించేవరకు మన వైఖరిలో మార్పులేదని ఎంపీలకు ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు.

నెలాఖరులోగా తేల్చకపోతే మళ్లీ ఉద్యమం: ముద్రగడ



కాపులను బీసీ జాబితాలో చేర్చక పోతే మళ్లీ ఉద్యమం చేపడతామని కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెలాఖరులోగా కాపులను బీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ నుంచి మళ్లీ ఉద్యమం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ మలిదశ ఉద్యమం రాజకీయంగానా? లేక కులపరంగానా? అన్నది 13 జిల్లాల అధ్యక్షులతో చర్చించి నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

రెండు నెల్లలో 93 చిరుత పులుల మృత్యువాత!



ప్రత్యేక ప్రతినిధి: ఈ ఏడాది తొలి రెండు నెలల్లో దేశవ్యాప్తంగా 93 చిరుత పులులు మృత్యువాత పడడంపై పర్యావరణవేత్తలు, వన్యప్రాణి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిలో చాలా వరకు వేటగాళ్ల వల్లే ప్రాణాలు కోల్పోయినట్టు చెబుతున్నారు. పులి చర్మం, గోళ్లు, ఇతర వాటి కోసం వేటగాళ్లు యథేచ్ఛగా వాటిని సంహరిస్తున్నారని పేర్కొన్నారు. చిరుత పులుల మరణాల్లో ఉత్తరాఖండ్ అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ 24 పులులు మరణించాయి. ఆ తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర (18), రాజస్థాన్ (11)లు ఉన్నాయి. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ సొసైటీ ఆఫ్ ఇండియా (డబ్ల్యు పీఎస్ఐ) గణాంకాల ప్రకారం మృతి చెందిన వాటిలో కేవలం 12 పులులు మాత్రమే సహజంగా మృతి చెందగా, మిగతావి వేటగాళ్ల చేతుల్లో బలయ్యాయి. వీటిలో 8 పులులు రోడ్డు, రైలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయాయి. ఐదింటిని గ్రామస్థులు చంపేయగా, ఇతర పులులతో పోరాడుతూ మరో ఏడు మృతి చెందాయి. మరో ఐదు చిరుతలు.. పులులు, ఇతర జంతువుల దాడిలో మృతి చెందాయి. ఒకటి విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోగా రెండు రెస్క్యూ ఆపరేషన్‌లో మృతి చెందాయి. లక్నోలో ఒకదానిని పోలీసులు కాల్చి చంపారు. గుజరాత్, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో నాలుగు పులులను స్మగ్లర్ల నుంచి సజీవంగా స్వాధీనం చేసుకున్నారు. కాగా, గతేడాది ఇదే సమయానికి 131 పులులు మృతి చెందాయి.

అట్టుడుకిన పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పినప్పటికీ, ఇంతవరకు కేంద్రం అందుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదని, రాష్ట్రానికి రావల్సిన నిధులు విషయంలో కూడా కేంద్రం దోబూచులాడుతోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాలనుద్దేశించి కేంద్రం దిగివచ్చేవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఎంపీలు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ లోక్ సభ సభ్యులు శివప్రసాద్ ఎప్పటిలాగే వినూత్న రీతిలో తమ నిరసన తెలియచేశారు. ఎన్టీఆర్ వేషధారణలో ఆందోళన నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని ఆవేదన చెందారు. ఢిల్లీ కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోదీ మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

టీడీపీ నిరసనకు కాంగ్రెస్ సంఘీభావం

పార్లమెంట్ వద్ద గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు కలిసి తమ సంఘీభావాన్ని తెలియచేశారు.కాంగ్రెస్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి నిరసన శిబిరం వద్దకు వచ్చి తమ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అన్నారు.విభజన హామీలను నిర్లక్ష్యం చేస్తే కేంద్రానికి బుద్ధి చెబుతామన్నారు. రాజకీయంగా ఎలాంటి విభేదాలున్నా సమస్యల పరిష్కారంలో మాత్రం కలిసి పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారంపై కేంద్రం కుంటిసాకులు చెబుతోందన్నారు. విభజన సమయంలో ఓటు వేసిన భాజపా నేతలు ఇప్పుడు కాంగ్రెస్‌పై నెపం నెట్టుతున్నారని విమర్శించారు. కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సమస్యలపై తాను తెదేపా కంటే ముందు నుంచే పోరాడుతున్నానని స్పష్టం చేశారు

పార్లమెంట్ ఎదుట వైసీపీ నిరసన

ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలకు డిమాండ్ చేస్తూ పార్లమెంట్ మెయిన్ గేట్ వద్ద రాష్ట్రానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ లోకసభ, రాజ్యసభ సభ్యులు మంగళవారం కూడా తమ నిరసన కొనసాగించారు. రెండు రోజులుగా వీరు ఆందోళన కొనసాగిస్తునే వున్నారు. లోకసభ, రాజ్యసభల్లో సభ్యులు తమ డిమాండ్ తెలియచేయడంతో పాటు,పార్లమెంట్ వెలుపల కూడా తమదైన శైలిలో వైసీపీ సభ్యులు పోరాటం సాగిస్తున్నారు. సభలో హోదా అంశంపై చర్చించాలంటూ వైవీ సుబ్బారెడ్డి మంగళవారం లోకసభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. మరోవైపు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద వైఎస్ఆర్ సీపీకి చెందిన పలువురు ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దొందూ దొందే అని నిరూపించుకున్నాయన్నారు. రాష్ట్ర విభజన చేసి కాంగ్రెస్ పార్టీ తప్పు చేస్తే, విభజన చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా బీజేపీ కాలయాపన చేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తోందన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ అశ్రద్ధ వలనే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, కేంద్రంతో వున్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించుకొని తెలుగుదేశం ప్రభుత్వం విభజన చట్టాన్ని అమలు చేసేలా, ప్రత్యేక హోదా వచ్చేలా కృషి చేయకపోవడం విచారకరమని విజయసాయిరెడ్డి తదితరులు పేర్కొన్నారు. డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా పక్షాన తాము పార్లమెంట్ లోపల, వెలుపల పోరాడతామని వారు స్పష్టం చేశారు.

బాలీవుడ్ సీనియర్ నటి షమ్మి మృతి



ముంబై: బాలీవుడ్ సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటి షమ్మి తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 89 ఏళ్లు. షమ్మి మరణవార్తను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సందీప్ కోస్లా వెల్లడించారు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ కూడా షమ్మి మృతిపై స్పందించారు. 'షమ్మి ఆంటీ చాలా మంచి నటి. మంచి మనసున్న వ్యక్తి. ఎన్నో ఏళ్లపాటు నటిగా రాణించారు. మాకు మంచి ఫ్యామిలీ ఫ్రెండ్. తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటున్నా' అంటూ ట్వీట్ చేశారు.

కమెడియన్‌గా షమ్మి మంచి పేరు తెచ్చుకున్నారు. 200కు పైగా సినిమాల్లో నటించారు. ఆమె నటించిన 'హమ్ సాత్ సాత్ హై', 'గోపీ కిషన్', 'హమ్', 'కూలీ నంబర్ 1' తదితర చిత్రాలు ఘన విజయం సాధించాయి. బుల్లితెరపై కూడా ఆమె చాలా షోస్ లో నటించారు.

ఆఫ్ఘనిస్థాన్‌తో శాంతి చర్చలకు తాలిబన్ ఉగ్రవాదులు రెడీ

ఆఫ్ఘనిస్థాన్ : ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీతో శాంతి చర్చలకు తాలిబన్లు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్థాన్‌లోని హెరాత్ ప్రొవిన్షియల్ కౌన్సిల్ ఛైర్మన్ కమ్రాన్ అలీజై నిర్ధారించారు. ఉగ్రవాద సంస్థతో శాంతి చర్చలు జరగనున్నట్టు చెప్పారు. అయితే ఇందుకోసం తాలిబన్లు కొన్ని ముందస్తు ఆంక్షలు విధించినట్టు పేర్కొన్నారు. తుర్క్మెనిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్-ఇండియా (టీఏపీఐ) గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పించాలనే నిబంధన విధించినట్టు తెలిపారు. శాంతి చర్చలపై తాలిబన్ సంస్థ మాట్లాడుతూ టీఏపీఐ ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పిస్తే శాంతి చర్చలకు తాము సిద్ధమని ప్రకటించింది. అంతేకాదు.. అలా జరిగితే ప్రాజెక్టు రక్షణ బాధ్యతలను తాము చూసుకుంటామని పేర్కొంది. ఉగ్రవాద సంస్థ నిర్ణయాన్ని హెరాత్ గవర్నర్ మొహమ్మద్ ఆసిఫ్ రహీమీ స్వాగతించారు. శాంతి చర్చల్లో పాల్గొంటే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. "ప్రభుత్వ వ్యతిరేక శక్తులందరికీ తలుపులు తెరిచే ఉన్నాయి. ఉద్యోగావకాశాలు అందరికీ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని రహీమీ పేర్కొన్నారు. తాలిబన్లతో చర్చలు జరపాలన్న ఘనీ నిర్ణయాన్ని పాకిస్థాన్ స్వాగతించింది.





విలేజ్....కరప్షన్ కింగ్స్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం పాలన మాట అటు వుంచితే గ్రామ పరిపాలన మాత్రం ఆయన చెప్పుచేతుల్లోనే వుంచు కుంటూ సర్వం తానై వ్యవహరిస్తూ అధికార దర్పణం వెలగబెడుతూ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తారు. ఇంతకీ అంతటి మహోన్నతమైన ఉద్యోగమేమిటని ఆశ్చర్యపోతున్నారా ? అదే... ఇటీవల అవినీతి నిరోధకశాఖ పుణ్యమానని ఇద్దరు గ్రామ పరిపాలనాధికారులు(వీఆర్వో)ల పట్టుబడడం, వారి అక్రమార్జన, స్థిరచరాస్తులు కోట్లరూపాయలు వెలుగుచూడడం బట్టి వీఆర్వోల రాబడి ఏంటో తెలియని వారికి సైతం సవివరంగా చాటిచెప్పినట్టు అయింది.

విశాఖ జిల్లా రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత గల జిల్లా.ఒక వైపు రాష్ట్రంలోనే అతిపెద్ద మహావిశాఖనగరపాలక సంస్థతో పాటు 42 మండలాలు కలిగిన ఈ జిల్లాలో గ్రామ పరిపాలనాధికారుల పాత్ర అత్యంత కీలకం.గ్రామ స్థాయిలో వీరే సర్వస్వం.ఆయా గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం వారి వద్దే వుంటుంది. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటుకు సంబంధించి ఆస్తుల వివరాలన్నీ వీరి వద్దే పక్కా సమాచారం వుంటుంది. అక్కడ పరిపాలనాధికారిగా ప్రభుత్వం తరుపున ఏ చిన్న కార్యక్రమం జరగాలన్నా, ప్రజలకు ఎలాంటి సేవలు అందాలన్నా వీఆర్వోలదే బాధ్యత. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పత్రం జారీ చేయాలన్నా అక్కడ వీఆర్వోయే కీలకం.ఒకరంగా చెప్పాలంటే ప్రజలకు, ప్రభుత్వానికి వారధి వంటివారు.

అధికార దుర్వినియోగం

ప్రభుత్వం తమకు ఇచ్చిన అధికారాన్ని పలువురు వీఆర్వోలు దుర్వినియోగం చేస్తున్నారు. స్వార్థ స్వప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ "దీపం వుండగానే దేవుకో" అన్నచందాన అక్రమార్జనకు కక్కుర్తి పడుతూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్న వైనం అటు ప్రభుత్వానికి తీవ్రంగా నష్టపరచడంతో పాటు,ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు కొందరు పెద్దలకు మాత్రమే పరిమితమయ్యేలా వ్యవహరించడం గమనార్హం. గ్రామ స్థాయిలో ప్రతి చిన్న పనికి వీరు లంచం డిమాండ్ చేయడంతో పాటు,పలు రికార్డులు తారుమారు చేయడం, సర్వే నంబర్లు మార్చివేయడం, ప్రభుత్వ భూములను ప్రయివేటు భూములుగా బదలాయించడం వంటి మోసాలకు పాల్పడుతూ ఇటు ఉన్నతాధికారులకు, అటు ప్రభుత్వానికి కళ్లు కప్పి కోట్లాది రూపాయలు దండుకుంటూ, పరోక్షంగా పలువురు అక్రమార్కులకు సాయపడుతున్నట్టు తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణగా ఇటీవల అవినీతి నిరోధకశాఖ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ కాండ్రేగుల సంజీవ్‌కుమార్, పోలిశెట్టి వెంకటేశ్వరరావుల ఉదంతమే ఉదాహరణ. అంతకముందు కూడా పలువురు వీఆర్వోలు ఏసీబీకి పట్టుబడడం అక్రమాస్తులు వెలుగుచూడడం జరిగింది.

రాజకీయ నాయకులకు దారి చూపేది వీరే...

పలువురు భూ కబ్జాకోరులు, రాజకీయ నాయకులకు పలువురు వీఆర్వోలు అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా వారి వద్ద వున్న రెవెన్యూ రికార్డులు ఆధారంగా ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ వున్నాయో? అవి ఏ విధంగా తమ పేరున మార్చుకోవాలూ దారి చూపేది వీరేనన్నది అందరికీ తెలిసిందే. అందుకే పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్లు తదితరులంతా ముఖ్యంగా వీఆర్వోలను ప్రసన్నం చేసుకుంటారు. వారి కనుసన్నల్లోనే వందల ఎకరాలు భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయం ఇటీవల దర్యాప్తులో కూడా వెలుచూసింది. ప్రభుత్వ భూములు, ఇనాం, దేవస్థానం, వక్ఫ్‌బోర్డ్ ఇలా అనేక భూములు అన్యాక్రాంతం చేయడంలో వీఆర్వోలు సదరు నేతలకు, బడాబాబులకు అందించిన సహాయ, సహాకారం అంతా ఇంత కాదు. ఒక వైపు కార్యాలయం లోపల, మరో వైపు వెలుపల సహాయ, సహకారాలు అందించిన ఘనత ఆయా వీఆర్వోలకే దక్కుతుంది. తమ ఉద్యోగాన్ని సైతం లెక్కచేయకుండా పలు రికార్డులు తారుమారు చేసే స్థాయికి వారు ఎదిగిపోయారంటే అక్కడ వారు పొందుతున్న లబ్ధి ఏంటో మరి వేరేగా చెప్పనవసరం లేదు.

అర్బన్ వీఆర్వోలకు కలిసివచ్చిన విలీనం

మహావిశాఖనగరపాలక సంస్థలో అంతకుముందు గాజువాక, పంచగ్రామాలు విలీనం, తాజాగా భీమిలి, అనకాపల్లి మున్సిపాల్టీల విలీనంతో పలువురు వీఆర్వోలకు కలిసివచ్చిందనే చెప్పాలి. రూరల్ జిల్లాల్లోని వీఆర్వోలు కంటే అర్బన్ వీఆర్వోలకు కోట్లాదిరూపాయలు ఆదాయం సమకూరేందుకు పుష్కలమైన అవకాశాలుండడంతో పలువురు గ్రామీణప్రాంతాల నుండి తమ రాజకీయ పలుకుబడి, ధన ప్రభావాన్ని చూపి అర్బన్‌లో వీఆర్వోలుగా చేరి కోట్లాది రూపాయలు అక్రమార్జన కూడబెట్టడం గమనార్హం. ఒకవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు , మరో వైపు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు అండదండలు అందించి అంతిమంగా బినామీ పేరిట ఆస్తులు, కోట్లాది రూపాయలు ఆస్తులు కూడబెట్టుకోవడం గమనార్హం.

రూ. కోట్ల వేటలో సెంచరీ కొట్టిన సంజీవ్

జిల్లాలో దాదాపు వంద కోట్ల రూపాయలు అక్రమాస్తులు కూడబెట్టుకొని కోట్లార్జనలో సెంచూరికి రీచ్ అయ్యారు. వీఆర్వో సంజీవ్ కుమార్. ఏసీబీ దాడుల్లో ఈయనకు పెద్ద ఎత్తున ఆస్తులున్నట్టు వెలుగుచూసింది. నగరంలోని ఎంవీపీ కాలనీ 19 కోట్ల రూపాయలు విలువచేసే స్థిరాస్తితో పాటు మధురవాడ,ఎండాడ, గాజువాక, పరదేశీపాలెం,అనకాపల్లిభూములున్నాయి. అలాగే విజయనగరం జిలా ఎల్.కోట మండలంలోని గంగుబూడిలో 180 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. ఇందు కోసం రూ. 57.25 లక్షల అడ్వాన్సు ఇచ్చినట్లు ఏసీబీ నిగ్గుతేల్చింది.కాపులుప్పాడ పరిధిలోని నగరపాలెంలో 5 ఎకరాల ఖాళీ స్థలానికి రూ. 64.38 లక్షలకు కొనుగోలు చేశారు.మొత్తంగా ఈయన ఆస్తి 100 కోట్లు రూపాయలుగా ఏసీబీ నిర్ధారించింది.అలాగేపోలిశెట్టి వెంకటేశ్వరరావు కూడా కోట్లాది రూపాయలు అక్రమార్జన చేసి అడ్డుగా ఏసీబీకి దొరికిపోయారు.

రెవెన్యూశాఖలో కలవరం

ఇద్దరు వీఆర్వోలు ఒకేసారి ఏసీబీకి పట్టుబడడంతో జిల్లా రెవెన్యూ యంత్రాంగంలో కలవరం మొదలైంది. ఇద్దరు వీఆర్వోలు పెద్ద ఎత్తున ఆస్తులు కూడగట్టుకోవడంతో ఏసీబీ అధికారులు దాడులు చేసిన విషయం విధితమే. ఈమేరకు మరికొందరిపై కూడా దాడులు నిర్వహించే అవకాశం వుందనితెలుస్తోంది. ఇదిలావుండగా ఏసీబీకి పట్టుబడిన వీఆర్వోలు ఇద్దర్నీ సస్పెండ్ చేస్తూ సీసీఎల్ఏ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు జారీ చేశారు.

6 ఏళ్ల మను ఖాతాలో మరో స్వర్ణం

ప్రపంచకప్‌లో భారత షూటర్ల హవా



ఢిల్లీ: సీనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల హవా కొనసాగుతోంది. తాజాగా మరో స్వర్ణ పతకం భారత్ ఖాతాలో చేరింది. ఈ టోర్నీలో యువ షూటర్ మను బాకర్ సంచలనాలు సృష్టిస్తోంది. సీనియర్ విభాగంలో తొలి ప్రపంచకప్ ఆడుతున్న 16 ఏళ్ల మను.. సోమవారం జరిగిన మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో రెండుసార్లు ప్రపంచకప్ స్వర్ణ పతక విజేత అలెగ్జాండ్రా జవాలాను వెనక్కినెట్టి పసిడి పతకాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే.

తాజాగా ఆమె మరో పసిడి పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. టోర్నీలో భాగంగా మంగళవారం 10మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్ కోసం మను మరో భారత ఆటగాడు ఓం ప్రకాశ్ మితర్వాల్‌తో జట్టు కట్టింది. 476.1 పాయింట్లతో మను జోడీ అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. జర్మనీ (475.2), ఫ్రాన్స్ (415.1) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మరో భారత జోడీ మహిమ తుర్హి అగర్వాల్-దీప్వ జోడీ 372.4 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

10మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు చెందిన మెహులి ఘోష్-దీపక్ కుమార్ జోడీ కాంస్యం సొంతం చేసుకుంది.

ప్రయాణికుడికి గుండెపోటు...

జపాన్‌లో ల్యాండయిన ఎయిర్ ఇండియా విమానం



ఢిల్లీ: ఎయిర్ ఇండియాకు చెందిన ఓ విమానం ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు వెళుతూ అత్యవసరంగా జపాన్ లో ల్యాండయింది. ఎయిర్ ఇండియాకు చెందిన ఫ్లయిట్ ఏఐ173 అత్యవసర వైద్య పరిస్థితుల్లో జపాన్‌లోని సప్పోరోకు మళ్లించినట్టు ట్విట్టర్ లో ఎయిర్ ఇండియా పేర్కొంది. దీనిపై ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి మాట్లాడుతూ... విమానంలో ఓ ప్రయాణికుడికి గుండెపోటు రావడం వల్లే విమానాన్ని జపాన్ లోని సప్పోరోకు మళ్లించినట్టు చెప్పారు. అయితే, అనంతరం ఇదే విమానం చిటోసే (సప్పోరో పట్టణానికి సమీపంలో) అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తిరిగి బయల్దేరి వెళ్లినట్టు ఎయిర్ ఇండియా ట్విట్టర్ లో పేర్కొంది. అయితే, గుండెపోటు వచ్చిన సదరు ప్రయాణికుడి వైద్య పరిస్థితిపై సమాచారం లేదు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
బుధవారం 7-3-2018


అమెరికాలో చిరుసాంగ్స్ వైరల్

మ్యూజిక్ - డ్యాన్స్ ని ఇష్టపడే వారు ఎక్కువగా భాషను పట్టించుకోరు. సాంగ్ బీట్ డ్యాన్సుకు తట్టుగా ఉంటే ఎవ్వరైనా ఇష్టపడతారు. అందుకే ఎక్కడో ప్రపంచం అంచున పుట్టిన పాటలు ప్రతి దేశంలో వినిపిస్తుంటాయి. ఇప్పుడు టాలీవుడ్ సాంగ్స్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అవుతున్నాయి. అందుకు ఉదాహరణగా కొంత మంది అమెరికాలో చేసిన పర్ఫెమెన్స్ వారికి మంచి గుర్తింపు తెచ్చింది. మెగా స్టార్ నటించిన ఖైదీ నెంబర్ 150 సినిమాలోని సాంగ్స్ ఎంతగా హిట్ అయ్యాయో అందరికి తెలిసిందే.

దేవి శ్రీ ప్రసాద్ అందించిన పాటలు అన్ని వర్గాల ప్రేక్షకులతో స్టెప్పులు వేయించాయి. ఇక అసలు విషయానికి వస్తే.. అమెరికాలోని ఓ టివి ఛానెల్ నిర్వహించిన షో టైమ్ ఎట్ థీ అపోలో అనే షో లో ఇండియాకు చెందిన శ్రాయ్ ఖన్నా గ్రూప్ ఖైదీ నెంబర్ 150 సినిమాలోని సుందరి అనే పాటకు స్టెప్పులేశారు. ఒరిజినల్ పాటలా కాకుండా వారి స్టైల్ లో పాటకు కొత్త అందాన్ని తెచ్చారు.

బ్రహ్మకుమారీల అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ కూటికుప్పల





గురువుల ఆధ్యాత్మిక భోధనలతో పాటు ఆచరణల అవసరం
భోధనల ఆచరణ లోపంతోనే ఇంకా సమాజాన్ని వెంటాడుతున్న రుగ్మతలు
డాక్టర్ కూటికుప్పల సూర్యారావు...

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆధ్యాత్మిక గురువులు కేవలం బోధనలకు మాత్రమే పరిమితం కాకుండా సత్ప్రవర్తన విధానం ఆచరించేలా మార్పులు తీసుకురావాలని పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అన్నారు. బ్రహ్మకుమారీస్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ కల్చరల్ ఫెస్టివల్ ఆన్ గాడ్స్ ప్లాన్ : రాజయోగ ఫర్ వరల్డ్ పీస్, హెల్త్ అండ్ హ్యాపీనెస్ అనే కార్యక్రమంలో డాక్టర్ కూటికుప్పల ఉపన్యసించారు. రాజస్తాన్ మౌంట్ అబూలో మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో 142 దేశాల నుంచి 40,000 పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ కూటికుప్పల సూర్యారావు "ఎమెర్జింగ్ థీయరీస్ ఆఫ్ సైన్స్ అండ్ స్పిరిట్యూవాల్టీ" అనే అంశంపై మాట్లాడారు. ధ్యానం ద్వారా చేకూరే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధన ఫలితాలను విపులీకరించారు. అదే సమయంలో దశాబ్దాలుగా ఆధ్యాత్మిక భోధనలు సాగుతున్నా తీవ్రవాదం, ఉగ్రవాదంతో పాటు మహిళలపై దారుణాలు ఇంకా కొనసాగడం ధారుణమన్నారు. మత పెద్దలు కేవలం బోధనలు చేయడమే కాక వాటిని ఆచరించేలా మనుషులను మార్చాల్పిన అవసరం ఉందన్నారు. చిన్నతనంలో తల్లి, యుక్త వయసు వరకు ఉపాధ్యాయులు, ఆపై ఆధ్యాత్మిక గురువుల ప్రభావం మనుషుల జీవితాలపై ఉంటాయన్నారు. ఈ ముగ్గురి ఆలోచనలు, ఆచరణల్లో ఇంకా పరిపూర్ణత అవస రమన్నారు. ఆధ్యాత్మిక బోధనలకు తగ్గట్టు వ్యక్తిగతంగా గురువులు కూడా ఆ అంశాలను ఆచరించాలని సూచించారు. మౌంటబులోని వివిధధ్యాన కేంద్రాలను డా.సూర్యారావు సందర్శించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో దేశ విదేశీయులతో పాటు ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఆధ్యాత్మికవేత్తలు బ్రదర్స్ అండ్ సిస్టర్స్ పాల్గొన్నారు. ఇదే సదస్సులో బ్రహ్మకుమారి ఇండోనేషియా నుంచి బికే బేహ్నా, పూర్వ జాతీయ బిసి కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారని విశాఖ శాఖ ప్రజాపిత బ్రహ్మకుమారీలు వేణి, విమలు తెలిపారు.

మహిళలు మహారాణులే

ఆస్క్ ఈవెంట్స్ ప్రతినిధి ఆషా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహిళలను వంటంటికి పరిమితం కాకుండా వారిలో వున్న ఉత్సహాన్ని రెట్టింపు చేసేందుకు విన్నూత్నంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆస్క్ ఈవెంట్స్ ప్రతినిధి ఆషా తెలిపారు. ముఖ్య అతిధిగా డాక్టర్ శిరిషా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఆషా మాట్లాడుతూ మహిళలు నిజంగా మహారాణులేనని, ఇంటి, బయట మహిళ ఉత్సహంగా, ఆరోగ్యంగా వుంటే ఆ ఇళ్ళు, ఊరు కూడా అలానే వుంటుందని తెలిపారు. అంతరాజతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్క్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ద్వార కానగర్ పౌరగ్రంథాలయంలో మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 'మహిళలు మహారాణులు' కాంటెస్ట్ పేరిట గెలుచుకునే పోటీలను నిర్వహిం చారు. 25 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సున్న మహిళలు సారీ తంబోళా, మెహంది, వివిధ పోటీలలో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆషా మాట్లాడుతూ మహిళలకు స్ఫూర్తి కలిగించే విధం గా ఈ పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ పోటీలు కొత్త ఉత్సాహాన్ని నింపుతాయన్నాని నిర్వాహకురాలు ఆషా పేర్కొన్నారు. ఆస్క్ ఈవెంట్స్ నేతృత్వంలోని మహిళలు ప్రతిష్ట మరింతగా పెంచేందుకు ఈ కాంటెస్ట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.





ఎన్నో ఆశ్చర్యకరమైన బహుమతులతో పాటు కాంటెస్ట్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన మెమోంట్స్ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన మహిళలకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ ప్రతినిధి వంశీ, అనురాధ, శ్రీదేవి, జయ ప్రభాశర్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సెట్విస్ సీఈవోగా బాబ్జీ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: సెట్విస్ సీఈవోగా ఎ.బాబ్జీ బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వరరావు పదవీవిరమణ చేయడంతో ఈ పోస్టు ఖాళీ అయ్యింది. సమాచార శాఖ సహాయ సంచాలకునిగా పనిచేస్తున్న బాబ్జీని పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఈవోగా కలెక్టర్ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన బాబ్జికి ఎస్.ఇ.టి.వి.ఐ.ఎస్‌లో భాగమైన క్రీడల శాఖ అధికారిణి జూన్ గెలియట్ వారి సిబ్బంది, ఎస్.ఇ.టి.వి.ఐ.ఎస్ సిబ్బంది అభినందనలు తెల్పారు.

అంత ఇగో అవసరమా?



ఫిదా బ్యూటీ సాయి పల్లవికి ఇగో ఎక్కువని.. తన కెరీర్ లో ఎక్కువ ఇరిటేట్ చేసిన హీరోయిన్ ఆమేనంటూ కొద్దిరోజుల క్రితం యంగ్ హీరో నాగశౌర్య ఓపెన్ గానే ఆమెపై ఫైరయ్యాడు. నాగశౌర్య - సాయిపల్లవి హీరో హీరోయిన్లుగా కణం సినిమాలో కలిసి నటించారు. ఈ సినిమా షూటింగులో వీళ్లిద్దరి మధ్య భేదాభిప్రాయాలు బాగానే వచ్చాయి. ఆ కోపంతోనే నాగశౌర్య సాయిపల్లవిని తప్పుపట్టాడని అందరూ అనుకున్నారు. కానీ వాళ్లద్దరి కనీసం మొహాలు చూసుకోలేనంత రేంజీలో ఇగో క్లాషెస్ వచ్చాయి.

కణం సినిమా తమిళ వెర్షన్ కరు ప్రీ రిలీజ్ ఈవెంట్ కొద్దిరోజుల క్రితం చెన్నైలో జరిగింది. ఈ ఈవెంట్ హీరో నాగశౌర్య అటెండవలేదు. అదేమంటూ గోవా షూటింగంటూ మాట దాటేశాడు. తాజాగా హైదరాబాద్ లో కణం ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. దీనికొచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఈవెంట్ కు అస్సలు రానేలేదు. కేవలం సాయి పల్లవికి ఎదురుపడాల్సి వస్తుందన్న కోపంతో తను హీరోగా నటించిన సినిమా ఈవెంట్ కు పూర్తిగా ఎగ్గొట్టేయడం సినిమా జనాలను ఆశ్చర్యపరిచింది. హీరోయిన్ తో గొడవలొస్తే సినిమా ప్రమోట్ చేయకుండా తప్పించుకోవడం ఏమిటని.. ఈ విషయంలో అంత ఇగోకు పోవడం సరికాదని ఇండస్ట్రీ జనాలు అంటున్నారు.

నాగశౌర్య తనపై చేసిన కామెంట్స్ కు సాయి పల్లవి గతంలోనే రెస్పాన్స్ ఇచ్చింది. తాను ఎవరినీ హర్ట్ చేయాలని అనుకోలేదని... తను ఎందుకు ఫీలయ్యాడో అర్థం కాలేదని చెప్పుకొచ్చింది. గొడవలను మనసులో పెట్టుకుని నాగశౌర్య రాకపోయినా తమిళం - తెలుగు రెండు ఈవెంట్లకు తనే హాజరై సినిమాపై అటెన్షన్ క్రియేట్ చేసింది సాయిపల్లవి. తరవాతయినా నాగశౌర్య కూడా సినిమా ప్రమోట్ చేస్తాడో.. ఇది సాయిపల్లవి సినిమా అని మొత్తంగా చేతులెత్తేస్తాడో చూడాలి.

అన్ని కలిసొచ్చే అంశాలే.. కాని..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్ లోనే ఎప్పుడు లేని విధంగా ఎంతో ప్రయోగాత్మకంగా తెరకెక్కిన చిత్రం రంగస్థలం. ఈ సినిమాపై ప్రస్తుతం అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రోజు రోజుకి అంచనాలు తారా స్థాయికి చేరుతున్నాయి. అంతే కాకుండా పాటలతో దేవి శ్రీ సినిమా బిజినెస్ ని కూడా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది.

లోకల్ గానే కాకుండా నాన్ లోకల్ మెగా ఫ్యాన్స్ కి కూడా తెగ నచ్చేశాయి. ముఖ్యంగా మన ప్రవాసులు తెలుగు సినిమాలు వస్తే ఏ మాత్రం మిస్ అవ్వరు అనేది అందరికి తెలిసిన విషయమే. అమెరికాలో తెలుగు ప్రేక్షకులు బలంగా ఉన్నారని మిలియన్ డాలర్ల బాక్స్ ఆఫీస్ వసూళ్లతో గుర్తు చేస్తుంటారు. ఇప్పుడు రంగస్థలం సినిమాపై కూడా ఓవర్సీస్ లో అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. యూఎస్ లో రెగ్యులర్ గా తెలుగు సినిమాలను చూసే వారి సంఖ్యతోనే సినిమా హాఫ్ మిలియన్స్ ని ఈజీగా దాటేస్తుందని చెప్పవచ్చు.



కూల్ వెదర్‌లో మిస్టర్ కూల్



యూత్ హీరోల్లో విలక్షణ నటుడిగా గుర్తింపు దక్కించుకున్నాడు శర్వానంద్. ఒక ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోకుండా చేస్తూ వచ్చిన వైవిధ్యమైన పాత్రలు అతడికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయి. రన్ రాజా రన్ లాంటి కామెడీ ఎంటర్ టెయినర్ లో ఎంతగా మెప్పించాడో మళ్లీమళ్లీ ఇది రాని రాజులాంటి ఇంటెన్సిటీ ఉన్న పాత్రను అంతకంటే బాగా చేసి శభాష్ అనిపించుకున్నాడు. లేటెస్ట్ గా మహానుభావుడు సినిమా తరవాత మరో ఎమోషనల్ స్టోరీ చేసేందుకు శర్వానంద్ ఓకే చెప్పాడు. కృష్ణగాడి వీరప్రేమగాథ ఫేం హను రాఘవపూడి డైరెక్షన్ లో పడిపడి లేచే మనసు చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ లేటెస్ట్ గా రివీల్ చేశారు. ఓ హిల్ స్టేషన్ లో ఓ ఉదయం వేళ మంచుకురుస్తుండగా కప్పులో టీ తాగుతున్న శర్వా లుక్ సింప్లీ సూపర్బనే చెప్పాలి. ఈ స్టిల్ లో హ్యాండ్సమ్ గా ఉండటంతో కాస్త రఫ్ గడ్డంతో కొంచెం కొత్తగా కూడా కనిపించాడు. అందాల రాక్షసి.. కృష్ణగాడి వీరప్రేమగాథలతో ఫీల్ గుడ్ లవ్ స్టోరీలను ఎంత బాగా తీయగలడో హను రాఘవపూడి ప్రూవ్ చేసుకున్నాడు. ఇప్పుడు కూడా అంతే పొయిటిక్ గా ఉండేలా పడిపడి లేచే మనసు టైటిల్ తో మరో ఫీల్ గుడ్ సినిమా తీయబోతున్నానని ఆల్రెడీ క్లారిటీ ఇచ్చేశాడు.

బికినీలు ఫెయిల్..

ముంబై భామ ఇషా తల్వార్ తన కెరీర్ ను మలయాళ సినిమాలతో మొదలుపెట్టింది. ఆ తర్వాత ఇతర భాషల నుంచి ఆఫర్స్ రావడంతో.. అన్ని చోట్లా ప్రయత్నాలు చేసింది. తెలుగులో గుండె జారి గల్లంతయిందే.. మైనే ప్యార్ కియా.. రాజా చెయ్యి వేస్తే చిత్రాలలో కనిపించింది. ఆ తర్వాత రెండేళ్ల క్రితం అనుకోకుండా హిందీ నుంచి పిలుపు వచ్చింది ఈ భామకి. ట్యూబ్ లైట్ మూవీలో క్యామియో చేసే ఛాన్స్ రావడం.. కాలాకాండిలో వచ్చిన ఆఫర్ తో ముంబైలో పాగా వేసేందుకు బాగానే ట్రై చేసింది ఇషా తల్వార్. బికినీ పోజులతో సోషల్ మీడియాను బాగానే వేడెక్కించింది. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా.. బాలీవుడ్ ఈ భామను అసలు పట్టించుకోనే లేదు. బికినీలు కూడా ఫెయిల్ అయ్యాయ్. రెండేళ్ల పాటు తన వంతు చేయాల్సిన ట్రయల్స్ అన్నీ పూర్తయిపోయినాక.. ఇప్పుడు తీరిగ్గా మళ్లీ కేరళకు మకాం మార్చేందుకు ప్రిపేర్ అయిపోయింది ఇషా తల్వార్. మలయాళ సినిమాలపైనే దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నానంటూ.. కవరింగ్ కబుర్లు కూడా చెప్పేస్తోంది. దక్షిణాది సినిమాలలో నటించి బోలెడంత నేర్చేసుకున్నానని అంటున్న ఇషా తల్వార్.. మలయాళ సినీ పరిశ్రమలో అయితే ట్యాలెంట్ కి బోలెడంత ఇంపార్టెన్స్ ఇస్తారని చెబుతోంది. అందుకే అదే పరిశ్రమపై ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయిందట. నిజానికి వాళ్లు తప్ప మరెవరూ ఈమెను అసలు పట్టించుకోవడ మే లేదు.. అదీ అసలు విషయం.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**